ఆంధ్ర సచిత్ర వారపత్రిక

		రు.	న.పై.
సంవత్సరం చందా	...	13	00
అర్ధ సంవత్సరం చందా	...	6	50
విడి ప్రతి	...		25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా	...	12	00
అర్ధ సంవత్సరం చందా	...	6	00
విడి ప్రతి	...	1	00

301693

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 50 సంచిక 56



సోమవారం 27-5-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

'ఆఫ్రికా సమైక్యత వెయ్యేళ్లు వర్ధిల్లాలి': హెయిలీ సెలాసీ శుభాశీస్సు

అడిస్ అబాబా సభ జయప్రదం అయినందుకు చక్రవర్తి హర్షం

దక్షిణాఫ్రికాతో సంబంధాల తెగతెంపులకు సభ్యుల పట్టుదల

అడిస్‌అబాబా, మే 26 :

ఆఫ్రికా సమైక్యతా ప్రణాళికలో, ఆఫ్రికా రాజ్యాధినేతల సమావేశ సభ్యులు గతరాత్రి సంతకాలు చేశారు. ఒక్క మొరాకో ప్రతినిధి మాత్రము సంతకము చేయలేదు. స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాధినేతల సమావేశము ఆఫ్రికా చరిత్రలో ఉజ్వలమైన ఘట్టంగా నిలుస్తుందనీ, ఆఫ్రికాఖండ సమైక్యత వెయ్యేళ్లు వర్ధిల్లాలని ఇథియోపియా చక్రవర్తి శ్రీ హెయిలీ సెలాసీ ఆకాంక్షించారు.

మనోవియా, కాసాబ్లాంకా రాజ్యాలనే విభేదానికి ఈ సభ స్వస్తి చెప్పింది.

"విరుసవ్వు సవ్వుతూ సమావేశ సభ్యుల నుద్దేశించి సెలాసీయిలా అన్నారు :" ఆఫ్రికా భవిష్యత్‌కు అవసరమైన ధైర్యవిశ్వాసాలను ఈ సమావేశం మనకు ఇచ్చింది. సమావేశాన్ని విజయవంతం చేయాలనే వాంఛతో మీరు వచ్చారు. మనం విజయం పొందాము. మన సమస్యలన్నిటిని పరిష్కరించుకునేందుకు గట్టి చర్యతీసుకునేందుకు మనమంతా కలసి ఒక ప్రణాళికను ఏర్పరచుకున్నాము. ఏ ఒకరూ తమంత తాము ఇతరులేరు; తమ సమస్యలను తామే పరిష్కరించుకోలేరు."

దక్షిణాఫ్రికా, పోర్చుగల్ దేశాలతో దౌత్య, కన్సులర్ సంబంధాలన్నిటిని తెగతెంపులు చేసుకోవలసిందిగా ఆఫ్రికా రాజ్యాలన్నిటిని ఆఫ్రికారాజ్యాధినేతల సమావేశంకోరిందని సమావేశవర్గాలవారు చెప్పారు.

దక్షిణాఫ్రికాతో ఆర్థికసంబంధాలు కూడా తెంచివేసుకోవలసిందిగాను, దక్షిణాఫ్రికా జాతి విచక్షణవిధానానికి ఏవిధంగాను ప్రోత్సాహమివ్వరాదని ఈ సమావేశం విజ్ఞప్తిచేసింది.

ఆ తరువాత ఉగాండా ప్రధాని శ్రీ మిల్టన్ ఒబోటే మాట్లాడుతూ మనవ్యవహారాలను ఒక ప్రణాళికను ఆమోదించి, కాసాబ్లాంకా మన్రోవియా సమావేశాల్లో ఆమోదించిన ప్రణాళికను పరిత్యజించినా మన్నారు. ఆఫ్రికాలో శిక్షణలు ఆఫ్రికాలో అనైక్యతను కల్పించేందుకు యిప్పుడు ప్రయత్నిస్తారని హెచ్చరించారు. పాకిస్తాన్ మనకెప్పటికీ యింకా ఆఫ్రికా ప్రాంతాలలో వుంటున్నదని ప్రకటించారు.

ఘనా అధ్యక్షుడు శ్రీ న్క్రూమెహ్ మాట్లాడుతూ, ఆఫ్రికా సమైక్యతా ప్రణాళికలో సంతకాలు జరుగడాన్ని మెచ్చుకుంటూ, స్వాతంత్ర్యానికై పోరాటము సాగిస్తున్న, స్వయం నిర్ణయాధికారం లేని ఆఫ్రికా రాజ్యాలవారికి, సమైక్య ఆఫ్రికా ఆధికారబలం యావత్తు అండగా వుంటాయన్నారు.

డహోమీ అధ్యక్షుడు శ్రీ హ్యూబర్ట్ మాగా ప్రసంగిస్తూ, లాగోస్ సమావేశాన్ని విజయవంతం చేసినందుకు ఎథియోపియా చక్రవర్తిని, ప్రభుత్వాన్ని, ప్రజలను అభినందించారు.

ఆఫ్రికా సమైక్యతా ప్రణాళికలో మొట్టమొదట ఆల్జీరియా ప్రధాని శ్రీ అహ్మద్ బెన్‌బెల్లా మిన్నముల్లో హర్షధ్వానాలమధ్య సంతకం చేశారు. ఆ తర్వాత అక్షరక్రమం ప్రకారం యితర రాజ్యాల అధినేతలు హర్షధ్వానాలమధ్య సంతకాలు చేశారు, సంతకాలు జరిగిన అనంతరం గతరాత్రి 1-35 గంటలకు సమావేశం అధికారికంగా ముగిసింది.

మొరాకో రాజుగాని, విదేశాంగ మంత్రికాని లాగోస్ సమావేశానికి హాజరుకాలేదు. ఆదేశం ప్రతినిధిగా ఉన్నతోద్యోగి అధికారి ఒకరు హాజరయ్యారు. ఈ సమావేశంలో మారిటేనియా పాల్గొన్నందుకు తమ వ్యతిరేకతను చూపే నిమిత్తము మొరాకో ఆఫ్రికా సమైక్యతా ప్రణాళికలో సంతకము చేయలేదని మారిటేనియా సమస్య పరిష్కరించబడేవరకు మొరాకో యింకా నూతన వ్యవస్థలో చేరక అభిప్రాయాలు వెలువరిస్తున్నారు.

మొరాకో ప్రతినిధి ప్రధాన్ మంత్రి ఎ. ఎఫ్. పి విలేకరితో మాట్లాడుతూ; ప్రణాళికా రచనలలో పాల్గొన్నదేశాలుకుండే అధికారాలు, తమ దేశానికివుంటూ, మందు కాలంలో ప్రణాళికలో సంతకంచేసే హక్కును తమదేశం పూర్తిగా వదలుకోలేదనారు.

ప్రణాళికలో సంతకంచేసే స్థితిలో మొరాకో లేదని శ్రీ జెన్‌తార్ ఆఫ్రికా రాజ్యాధినేతల గుహ్యసమావేశంలో చెప్పారు.

దక్షిణాఫ్రికా, పోర్చుగీసు విదేశవాణిజ్యాన్ని గట్టిగా నిషేధించాలని కోరుతూ ఆఫ్రికా రాజ్యాధినేతల సమావేశం తీర్మానించింది. ఆఫ్రికా జాతీయ స్వాతంత్ర్యఉద్యమాలకు సహాయంగా తమ విదేశాల్లో స్వచ్ఛంద సైనికదళాలను పెంపొందించేందుకు ఆఫ్రికా రాజ్యాధినేతలు నిశ్చయించారని, అన్నిరంగాలలో ఆఫ్రికన్ జాతీయవాదులకు శిక్షణనిచ్చేందుకు, వారికి సహాయంగా ప్రత్యేకనిధులను ఏర్పాటుచేసేందుకు, ఆయుధపరికరాల రవాణా వనతి కల్పిస్తామని సహాయపరిచేందుకు, ఆయుధపరికరాల రవాణా వనతి కల్పిస్తామని సహాయపరిచేందుకు సమావేశవర్గాలవారు తెల్పారు. జాతీయ స్వాతంత్ర్యోద్యమాలకు ఆఫ్రికారాజా లనుండి లభించే సహాయాన్ని సమన్వయపరచే నిమిత్తము ఒక సంఘాన్ని ఏర్పాటుచేసేందుకు కూడా నిర్ణయించారు. ఇథియోపియా, అల్జీరియా, ఐక్య అరబ్‌రిపబ్లిక్, తాంగన్యికా, గినియా, కాంగో (లియోపాల్డ్‌విల్లి), సెనెగల్, నైజీరియా ప్రతినిధులతో కూడిన సంఘము రెండువారాల్లో దార్-ఎ-సలాంలో సమావేశమవుతోందని తెలిస్తోంది. మేనెల 25 వ తేదీ "ఆఫ్రికా సమైక్యదినము"గా నిర్ణయించబడినది.

వలస విరుద్ధాలనా తీర్మానంలోని అంశాలు : (1) దక్షిణాఫ్రికా, పోర్చుగల్ పీడనను, విమానాలను ఆఫ్రికారాజ్యాలు తమ రేవులలోకి, విమానాశ్రయాల్లోకి అనుమతించరాదు. తమ భూభాగాలపై పై రెండుదేశాల విమానాలను ఎగురనివ్వరాదు. (2) దక్షిణ రొడీషియా సమస్యలో అల్పసంఖ్యాకులైన తెల్లవారి ప్రభుత్వానికి పార్లమెంటరీ అధికారాన్ని అప్పజెప్పరాదని ఇంగ్లండు నుంచోవటం (3) దక్షిణ రొడీషియాలో తెల్లవాళ్ల ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఆఫ్రికా జాతీయనాయకులు తీసుకొనే న్యాయమైన చర్యలకు ఆచరణరీత్యా గట్టి మద్దతు నివ్వడం (4) నైరుతి ఆఫ్రికాను కలుపుకోవడానికి దక్షిణాఫ్రికా ఏకపక్షంగా ప్రయత్నం చేసినా అది దురాక్రమణ చర్యగా భావించబడుతుందని హెచ్చరించడము (5) వలసరాజ్యాలు స్వాతంత్ర్యమును, మళ్ళీ పోర్చుగల్‌ను బలపరచటం ఆపవలసిందిగా అగరాజ్యాలను కోరటము ఈ తీర్మానంద్వారా జరిగింది.

ప్రణాళికకు సభ ఆమోదం

అడిస్‌అబాబా, మే 26 : 31 ఆఫ్రికన్ రాజ్యాల అధినాయక మహాసభ నిన్న సమాప్తమైన సందర్భంలో సమైక్య ఆఫ్రికా ప్రణాళిక ప్రకటించబడింది.

30 స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాల అధినేతలు, లేదా ప్రధాన మంత్రులు ఆమోదించిన ఈ "అఖిల ఆఫ్రికా ప్రణాళిక" సమగ్రించి మొత్తం ఆఫ్రికా ఖండానికి, మడగాస్కర్, పొరుగు దీవులకు కలిపి "ఆఫ్రికా సమైక్య సంస్థ" ఒక రూపొందించబడుతుంది. దీనికి క్రింది సంస్థలు వుండగలవు:

(1) రాజ్యాధినేతలు, ప్రభుత్వాధినేతల సంఘం ఇదే అత్యున్నత సంఘం.

(2) సభ్యత్వ దేశాల మంత్రిమండలి, ఇందులో విదేశాంగ మంత్రులు లేదా ఇతర మంత్రులు సభ్యులుగా వుండగలరు. రెండేసి సంవత్సరాలకు ఒకసారి మండలి సమావేశం జరుగుతుంది.

(3) ఒక ప్రధాన కార్యదర్శి, ఒక్కరు లేక అంతకంటె ఎక్కువమంది సహాయ కార్యదర్శులు వుండగల సెక్రటేరియట్.

(4) సభ్యత్వ రాజ్యాలమధ్య వివాదం ఉన్నంటే పరిష్కారానికి కమిషన్.

సభ్యత్వ రాజ్యాలు తమ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ప్రతిజ్ఞ చేసినవి.

కాసాబ్లాంకా, మన్రోవియా రాజ్యవర్గాల మధ్య విభేదాలను కొత్త ప్రణాళిక పరిష్కరించివేసినట్లే భావించవచ్చు.

ఆఫ్రికా సమైక్య సంస్థ మూలలక్ష్యాలు: ఆఫ్రికాలో అన్నిరకాల వలస పాలనను నిర్మూలించడం.

సభ్యత్వరాజ్యాల విధానాలను సమన్వయపరచడం. రక్షణ, రాజకీయ, దౌత్య, విద్యా, సాంస్కృతిక, విజ్ఞానశాస్త్ర విధానాలు సాంకేతిక సహకారం ఈ శీర్షిక క్రిందకు వస్తవి. సభ్యత్వరాజ్యాలు ఏ రాజ్యకూటంలో చేరరాదు.

సంతకాలుచేసిన రాజ్యాలలో మూడింట రెండువంతులు ధృవపరచగానే ప్రణాళిక అమలులోకి వస్తుంది.

పరతంత్ర ఆఫ్రికాదేశాలలో స్వాతంత్ర్యోద్యమాలు సాగిస్తున్న సంస్థలకు సహాయం అందచెయ్యడం నిమిత్తం ప్రత్యేక నిధినిర్వాటు చేసేందుకు అధినాయక మహాసభలో తీర్మానించబడింది.

ఋయవ్యాధి చికిత్స : తులసి ఉపయోగం

న్యూఢిల్లీ, మే 26 : ఋయవ్యాధి ప్రకోపాన్ని నిరోధించగల చురుకైన పదార్థం ఒకటి 'తులసి'లో ఉన్నట్లు తేలింది.

హిందువులు పరమపవిత్రమైనదిగా పరిగణించబడుతూ, యుగయుగాలుగా పూజలందుకుంటున్న ఈతులసిమొక్క అనేక జాడ్యాలకు ఔషధంగా గూడా ఉపయోగింపబడుతున్నది.

వల్లభాయ్‌పటేల్ శాస్త్రకోవిదాన కేంద్రంలో శాసనాంగబడిన పరిశోధనలుబట్టి తులసినుంచి లభ్యమయ్యే ఒకవిధమైన చురుకుపదార్థం ఋయవ్యాధి క్రిములను నిరోధించటంలో చురుకుగా పనిచేసు ందని సమాచారం లభిస్తుంది.

వెల్లుల్లిలోగూడా ఋయవ్యాధి వ్యాప్తిని అరికట్టగల పదార్థం ఉన్నటు కనిపెట్టబడ్డది.

80 లక్షల టన్నుల గోధుమ: 20 లక్షల టన్నుల బియ్యం

అమెరికానుండి దిగుమతికి త్వరలో చర్చలు: శ్రీ పాటిల్ ప్రకటన

న్యూయార్క్, మే 26 : ప్రస్తుత ఒప్పందానికి అదనంగా 1964 జూన్ నుండి 80 లక్షల టన్నుల గోధుమ, 20 లక్షల టన్నుల బియ్యం సరఫరా చేసుకోవటానికి కొత్త పి. ఎల్. 480 ఒప్పందంచేసుకునేవిషయమై అమెరికా అధికారులతో సంప్రదించనున్నామని భారత ఆహార, వ్యవసాయశాఖల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న సాయంత్రం ఇచ్చిన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

జూన్ 4 వ తేదీనుండి వాషింగ్టన్‌లో సంప్రదింపులు ప్రారంభ జరుగనున్నవి. సభకు పోజరయ్యే భారత ప్రతినిధిబృందానికి శ్రీ పాటిల్ నాయకత్వం వహిస్తున్నారు.

భారత్ అవసరాలరీత్యా వ్యయం పెరుగుతున్నదని అందుకు తోడ్పడిన అమెరికాకు ఎంతో ఋణపడివున్నామని వారు తెల్పారు. భారత్ గోధుమను బియ్యాన్ని తగినంతకా విలవజేయదలచిందని వారు చెప్పారు.

ప్రత్యేక నిల్వచేయాలనికూడా భారత్‌కోరుతున్నదని వారు తెల్పారు.

1960 సంవత్సరంక్రింద ఇంతవరకు భారత్‌కు అమెరికానుండి 6,50,000 టన్నులబియ్యం, 80 లక్షల టన్నుల గోధుమను అందాయని వారు చెప్పారు. ఈ ఏడాది మరో 40 లక్షల టన్నుల గోధుమలు రానున్నాయని వారు తెల్పారు. భారత్‌లో నిల్వ సదుపాయాలు లేక పోవటమే ఈ జాప్యానికి కారణమని వారు వివరించారు. జూన్ 1964 నుండి ప్రారంభమయ్యే సంవత్సరంలోగూడ గోధుమల రవాణా జరుగుతుందని ఈ సరకును మాత్రమేగాక జూన్ 1964 నుండి 4 సంవత్సరాలు ఆదనంగా 80 లక్షల టన్నుల గోధుమలు 20 లక్షల టన్నుల బియ్యం సరఫరా చేయటానికి ప్రస్తుత సంవత్సరాన్ని పొడిగించేవిషయమై సంప్రతింపులు జరిపి ఒక సంవత్సరానికి రావాలని కోరుకుంటున్నామని వారు తెల్పారు.

శ్రీ పాటిల్ ఆహారంభలో పాల్గొన్నాక జూన్ 14 వ తేదీన అమెరికాను విడచి వెళ్తారు.

ఇరాక్‌లో కాశీం వర్గం కుట్ర

0 మంది అధికారులు అరెస్టు: సైనికన్యాయస్థానం విచారణ

కైరో, మే 26

ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన కుట్ర నిన్న బయటపడటంతో ఇరాక్‌లో దాదాపు 60 మంది అధికారులు 120 మంది పౌరులు అరెస్టు అయినారని మధ్యప్రాచ్య వార్తా సంస్థ రాత్రి ఒక ప్రకటన చేసింది.

అరెస్టుచేయబడిన సైనిక నాయకులలో మోసూల్‌పటాలం సేనాని కర్నల్ అబ్దుల్ కెరీమ్ ఫరహాన్, వైమానిక బలానికి చెందిన మేజర్ అరెఫ్ అబ్దెల్ రజెక్ ఉన్నారు. మేజర్ రజెక్, కొద్దిరోజుల క్రితమే తన రాజీనామా లేఖను అందజేసి ఉన్నారు.

ఇక అరెస్టయిన పౌరులలో అరబ్ సోషలిస్టు పార్టీ నాయకుడు అబ్దెల్ రజెక్ షఫీక్, అడ్వొకేట్ రఫీ. నేషనల్ ఫ్రంట్ సభ్యుడు హేషమ్ అజావీ ప్రభృతులు ఉన్నారు.

తమకుట్ట సఫలమైతే కొత్త ప్రభుత్వంగా ఏర్పడటానికి కుట్టదారులు తయారుచేసిన జాబితా ఒకటి పోలీసులకు చిక్కినట్టు తెలుస్తున్నది:

ఈ జాబితాలో షఫీక్ ప్రధానమంత్రిగా పేర్కొనబడ్డారని మధ్యప్రాచ్య వార్తాసంస్థ వెల్లడించింది.

కుట్టదారుల విచారణకు ప్రత్యేక న్యాయస్థానం

ఈ కుట్రకు బాధ్యులైనవారిని విచారించటానికి ఒక "విప్లవ న్యాయస్థానాన్ని" వెలకొల్పుతూ ఇరాక్ అధ్యక్షుడు అబాన్ సలెమ్ ఆరిఫ్, ఉత్తరువు జారీజేశారని బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

పైనికట్రిబ్యునల్‌గా ఏర్పాటుచేయబడిన ఈ న్యాయస్థానానికి బ్రిగేడియర్ జనరల్ కుదాత్ చానర్ సౌహూద్, లెఫ్టినెంట్ కర్నల్ హుస్సేన్ అబ్దెల్ జబ్బార్, లెఫ్టినెంట్ కర్నల్ హసన్ ముస్తఫా ఎల్‌మకీన్ కెప్టెన్ ఫిదల్ జడ్డెస్ అల్‌హామీలు నియమితులైనారు.

ఇదిలా ఉండగా; ప్రధాని అల్ బకర్ ప్రభుత్వ సభ్యులు లేదా కుట్రకు నిరసన తెలుపుతూ బాగ్దాద్ పురవీధులగుండా పెరేడ్ జరిపారు. జాత్‌పార్టీని సమర్థిస్తున్న జాతీయ సైనికబలాలు, కార్మిక సంఘాలు విద్యార్థుల సహకారంతోడ్పాటుతో లేదా ప్రదర్శన ఏర్పాటు చేయబడ్డదని బాగ్దాద్ రేడియో పేర్కొంది.

ఈ కుట్రను బహిర్గతం చేయటంలో ప్రముఖుడుగా ఉండి తోడ్పడ్డ 'సాహసోపేత' శైనికులను పంపుచేయడం నిమిత్తం ప్రభుత్వం లేదా చర్యతీసుకున్నది.

సిరియా అధినేత మద్దతు

బాగ్దాద్, మే 26: సిరియా అధినేత జనరల్ ఎల్ అట్టాసీ, నిన్న ఇరాక్ నాయకులపై కుట్రకు గురైన సమ్మెట వారికి సిరియా మద్దతును గురించి హామీ ఇస్తూ వార్తా సంస్థకు పంపినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

సిరియా, తన సాయుధ బలాలన్నిటినీ ఇరాక్ చెప్పుచేతల్లో ఉంచినట్లు గూడా ఎల్ అట్టాసీ ప్రకటించారని యీ రేడియో తెలిపింది.

కైరో రేడియో ప్రకటన

కైరో, మే 26 : ఇరాక్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుపబడిన కుట్ర ఒకటి బయటపడ్డదని కైరో రేడియో ప్రకటించింది.

మాజీ ఇరాక్ ప్రధాని అబ్దెల్ కరీమ్ కాశిమ్ అనుయాయులు యీ కుట్ర పన్నినట్లు యీ రేడియో తెలిపింది.

బాగ్దాద్ రేడియో ప్రకటన : తొలి వార్తలు

బాగ్దాద్, మే 25 : ప్రభుత్వ భద్రతకు వ్యతిరేకంగా జరుపబడిన ఒక కుట్ర బహిరంగమైనట్లు బాగ్దాద్ రేడియో ప్రకటించింది. కుట్రదారులను బహిరంగంగా విచారించుచున్నారు కనుక ఇదిగూడా యీ రేడియో తెలిపింది.

కమ్యూనిస్టు పార్టీపై అర్జెంటైనా నిషేధం

బ్యూనస్ ఐర్స్, మే 25 అర్జెంటైనా ప్రభుత్వం, కమ్యూనిస్టు పార్టీని, దానికి బంధనమైనవి అనుసరించి నిషేధించింది. జనవరి 7 న జరుగనున్న పార్టీ ఎన్నికలలో కమ్యూనిస్టులను పాల్గొనకుండా చేయటం కోసం ప్రభుత్వం యీ చర్యతీసుకున్నది.

ఇటీవల టర్కీలో తిరుగుబాటు జరిగినప్పుడు ప్రభుత్వ సైనికదళాలు అంకారాలోని జాతీయ శాసనసభ భవనంవైపు వెళ్లుతున్న దృశ్యం. మాజీ కర్నల్ తలత్ ఐదెమీర్ ఈ భవనానికి వెనుకఉన్న యుద్ధశాఖ భవనంలో ఉండి తిరుగుబాటు నడిపించారు. ప్రభుత్వ సైనికదళాలు తిరుగుబాటును అణచివేసి, అయనను అరెస్టు చేశాయి.

అఖిలభారతకాంగ్రెస్ ఆదేశాలకు ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుని తృణీకారం

కార్యవర్గ సమావేశంలో అధికసంఖ్యాకులు ఆక్షేపణ : ఆంధ్ర కాంగ్రెస్‌రాజకీయాల్లో నూతన పరిణామం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మే 25 :

అఖిలభారతకాంగ్రెస్ ఆదేశాలను తృణీకరిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు వ్యవహరిస్తున్నందున నేడు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గసమావేశములో అధికసంఖ్యాకులు ఆక్షేపణ తెలిపినందున ఆంధ్రకాంగ్రెస్ రాజకీయాలలో నూతన పరిణామం ఏర్పడింది.

నేటిసాయంత్రము గాంధీభవన్‌లో జరిగిన సమావేశమునకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతవహించారు.

ప్రారంభములో కార్యవర్గము గత సమావేశము కార్యక్రమమును ధృవపరచి ఎన్నికల తాలూకు జమాఖర్చులను ఆమోదించారు.

ఎన్నికల కార్యక్రమమును ఖరారు చేయడానికి కార్యవర్గము రేపు మధ్యాహ్నం 3 గంటలకు సమావేశమవుతుందని నేటి సమావేశానంతరము శ్రీ బ్రహ్మయ్యగారు పత్రికా ప్రతినిధులతో చెప్పారు. ఆలోగా ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ తులసీరామ్ రాథర్, ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్యగారితో సంప్రదించి ఎన్నికలకు కార్యక్రమమును తయారుచేస్తారు, దానిని కార్యవర్గం ముందుపెడుతారు. కార్యవర్గం పరిశీలించినప్పుడే తుది నిర్ణయాధికారము రిటర్నింగ్ ఆఫీసరుదే అయివుంటుంది.

ప్రదేశ్‌కాంగ్రెస్ మాజీకార్యదర్శి శ్రీ వి. బి. రాజు సహా అనేకమంది సభ్యులు రిటర్నింగ్ ఆఫీసరుకు వ్యతిరేకముగా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు చేసిన ఫిర్యాదుగురించి విస్తృతంచేసినట్లు తెలిసింది. శ్రీ బ్రహ్మయ్యగారు అధిష్టానవర్గమునకు లేఖవ్రాసినట్లు పత్రికలలో ప్రచురించబడిందనీ సత్యదూరమనీ, పత్రికావార్త నిజమేనా అని నిగ్గుదీసి అడిగినట్లు తెలుస్తోంది. కాంగ్రెసు అధిష్టానవర్గమునకు వాస్తవ పరిస్థితి వాస్తవమేనని అయితే పత్రికావార్తలను గూర్చి ఏమి చెప్పనని శ్రీ బ్రహ్మయ్య అన్నారట తాము వాసిన ఉత్తరములో అనేక విషయాలు వున్నాయని శ్రీ బ్రహ్మయ్యగారు అనగా శ్రీ రాజు, మరికొందరు ఆ ఉత్తరాన్ని కార్యవర్గం ముందు వుంచవలసిందిగా అడిగారు. అందుకు అధ్యక్షుడు నిరాకరించి సమయము వచ్చినప్పుడు కార్యవర్గమునందు పుచురుతరని అన్నారు. ఉత్తర ప్రత్యుత్తరాలలోపున విషయాలను వెల్లడించడము వాంఛనీయము గాదని చెప్పారట. ఉత్తరము పత్రికలకు ఎర్పాటుందోలనుకు తెలియదని, తాము పత్రికలవారికి సాధారణముగా వార్తలు చెప్పనని అన్నారట.

దాదాపు సమావేశములోవున్న 23 గురు సభ్యులలో 13 మంది అధ్యక్షుని వర్గము తమ అభ్యర్థనను సమోదు చేయించవలసిందిగా కోరారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిలో సహా అధికార కాంగ్రెసుకు చెందిన కొంతమంది సభ్యులకు ఇది నచ్చలేదు. శ్రీ సంజీవరెడ్డి కొంతమంది సభ్యుల నట్లుండనుకు బహిరంగముగానే తన మనస్తాపమును వ్యక్తముచేశారు. అయినా ముఖ్యమంత్రి తిగిరి కోపతాపములకు కూడా జంకుండా తమ ఆక్షేపణను సమోదు చేసి తీరాలని సభ్యులు పట్టుబట్టారు. అయితే అందుకు అధ్యక్షులు నిరాకరించినట్లు తెలుస్తున్నది.

ఇదే విధంగా సభ్యులు అఖిలభారత కాంగ్రెసు ఆదేశమునకు భిన్నముగా రాజ్యసభ సభ్యులు శ్రీ కోట పున్నయ్యను ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శిగా నియమించినందుకు ఆక్షేపణ తెలియజేశారు. ఈ విషయమై దరిమిలా చర్య తీసుకునేముందు అఖిలభారత కాంగ్రెసును సంప్రదిస్తామని శ్రీ బ్రహ్మయ్య చెప్పినట్లు తెలుస్తున్నది.

నేటి సమావేశములో జరిగిన ఈ సంఘటనలు భవిష్యత్‌లో జరుగబోయే సంఘటనలకు నాందిగా, సూచనలుగా భావించబడుతున్నాయి ప్రదేశ్ కాంగ్రెసు సమావేశములో ప్రజాస్వామ్య పద్ధతులను అనుసరించకపోతే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి వ్యతిరేకతను ఫిర్యాదు నడిపించడము కష్టసాధ్యమే గావచ్చని కార్యవర్గములోని ఒక ప్రముఖ సభ్యుడు అన్నారు. ఈ గుంపున, బుకాయింపులు ఇక సహించబడవని కూడా ఆయన అన్నారు.

కార్యవర్గ సమావేశానికి హాజరైన ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ తులసీరామ్ జాధవ్ పత్రికా ప్రతినిధులతో లామేదోషము చేయక పోయినా ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు తమకు వ్యతిరేకముగా ఫిర్యాదు చేయడము విచారకరమైన సంగతి అని అన్నారు.

"ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని, శాసనసభా కాంగ్రెసు పక్షనాయకుని ఇంతకుపూర్వము రెండుసార్లు కలుసుకున్నాను. ప్రతివిషయం గురించి ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రదిస్తూనే వున్నాను. జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకము సందర్భమున జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలకు పోజరైనప్పుడు మైనారిటీ అభిప్రాయాలకుగాని, మెజారిటీ అభిప్రాయానికిగాని నేను అభ్యంతరము చెప్పలేదు. జిల్లా కాంగ్రెసు కార్యవర్గములో అల్పసంఖ్యాక, అధికసంఖ్యాక వర్గాలనుండి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకమునకు పేర్ల జాబితాలు అందాయి. ఇంతవరకు 12 జిల్లాల్లో పర్యటించాను. ఇంకా 8 జిల్లాలు వున్నాయి. నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్, వరంగల్లు, ఖమ్మం, గుంటూరు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళము జిల్లాలకు వెళ్ళవలసివుంది. అందువలన ఇంకా కార్యక్రమము కొలిక్కి రాలేదు. ఏజిల్లాకు రిటర్నింగ్ ఆఫీసరు నియామకము జరుగలేదు. ఈపరిస్థితులలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నాకు పక్షపాతము అంటగట్టుతూ వుండటము ఆశ్చర్యముగా వుంది. అందులో సంప్రదిస్తూ నిష్పక్షపాతముగా వుండటమే నా దోషము అనుకుంటాను" అని శ్రీ జాధవ్ అన్నారు.

జూన్ 15 నాటికి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లనేర్పరచు ఖరారు చేస్తామని ఎన్నికలన్నీ ఆగస్టు ఆఖరుకు పూర్తకావలసి వుందని చెప్పారు.

కార్మికులకు కనీసవేతనం: శ్రీ సంజీవయ్య సూచన

జైపూర్, మే 26:

పారిశ్రామిక సంస్థలో కార్మికులు సహభాగస్వాములు కావున వారు జీవించటానికి సరిపడే వేతనాన్ని పరిశ్రమలాభాల్లో వాటానుకోరటం న్యాయసమ్మతమేనని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య నిన్న ఇక్కడ భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 14 వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ చెప్పుకొచ్చారు. కార్మికులకు న్యాయసమ్మతమైన వేతనం లభించేట్లు చూడటమే ప్రభుత్వంయొక్క లక్ష్యం. అందుకు ప్రభుత్వం ఎన్నో తాత్కాలిక చర్యలను తీసుకున్నదని, పెద్ద పరిశ్రమలకు వేతన నిర్ణయ మండలులను ఏర్పాటుచేసిందని వారు తెల్పారు.

కార్మికులకు జాతీయ కనీస వేతనం ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు. సాంఘంలో కనీసం రు 1 ను జాతీయ కనీస వేతనంగా ఏర్పాటు చేయటం ప్రభుత్వానికి సాధ్యం కావచ్చునని దీని అమలు చేయటానికి అధిక సాధ్యతను ఏర్పాటు చేయవలని వారు తెల్పారు.

వ్యవసాయ కార్మికులకు ఒక వ్యవస్థగా రూపొందించే నిమిత్తం ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు తయారుచేయవలసిందని దానిని నిర్ణీత బిల్లులో ప్రారంభించాలని వారు సూచించారు.

కార్మికుల అభ్యుదయం పైనే దేశ సాధ్యం ఆధారపడి వున్నదని వారు తెల్పారు. దేశంలో పారిశ్రామిక, సాంఘిక విప్లవం తేవటానికి చురుకున్న కృషి నిశ్చయాన్ని సంఘర్షణ ప్రతిఘటనలు చేయుచున్నాయని వారు తెల్పారు.

నిరుద్యోగ సమస్యను గురించి ప్రస్తావిస్తూ శ్రీ సంజీవయ్య కార్మికుల విరోధిగాదర్శ సహకార అంగస్థులను ఏర్పాటు చేయటం అవి ఉన్నచోట వాటి చురుకుగా పని చేయుచుటం ధరల పెరుగుదలను అరికట్టగలరని తెల్పారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో కార్మికులు ఉదారంగా విరాళాలనిస్తున్నందుకు శ్రీ సంజీవయ్య వారిని అభినందించారు. దేశరక్షకు ఎంతటి త్యాగమైనా చేయటానికి సిద్ధపడితే, కార్మికుల తమ త్యాగసహకారం ప్రతిఫలించి శత్రువును తరిమివేయగలమని వారు తెల్పారు.

క్రీడారంగం

పంజాబ్ పై హైద్రబెద్ గెలుపు: కొల్హాపూర్ చే ఆంధ్ర ఓటమి

జాతీయ కబడ్డీ పోటీలలో మరికొన్ని ఫలితాలు

అల్హాబాద్, మే 25: జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలలో హైదరాబాద్ పంజాబ్‌ను 51-20 పాయింట్లతో ఓడించగా కొల్హాపూర్ ఆంధ్రపై 61-39 పాయింట్లతో గెలుపు సాధించింది.

ఇక మధ్యప్రదేశ్ హైద్రాబాద్‌లకు పోటీ జరుగవలసి వున్నది. అందులో గెలిచినవారు "స" గ్రూపు ఛాంపియనులు.

నిన్న పురుషుల ఛాంపియన్‌షిప్ చేబట్టిన రైల్వేస్ నేడు ఉత్తర ప్రదేశ్‌ను 101-15 పాయింట్లతో 'చిత్తు' చేశారు.

స్త్రీల పోటీలో నేడు పంజాబ్ ఉత్తర ప్రదేశ్‌ను 37-35 పాయింట్లతో ఓడించింది.

లారీ అమ్మకము

ఆంధ్ర, తమిళనాడు మార్గాలలో పరుగెత్తుచున్న 1955 మోడలు లేలాండ్ MDH 3228 లారీ అమ్మబడును. వివరములకు: ఎస్. పి వరదప్పచెట్టియార్, 15 ఎ, కొసవీధి, పెద్దకాంచీపురం, చెంగల్పట్ జిల్లా.

నోటిఫికేషన్

ఆంధ్రా యూనివర్సిటీ కాలేజి, వాల్తేరు

(ది జె. వి. డి. కాలేజ్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ)

ప్రిన్సిపల్, ఆంధ్రా యూనివర్సిటీకాలేజి, వాల్తేరు, వారికి రు. 1/- చెల్లించి, ప్రవేశములకొరకు విద్యార్థి ఫారములమీద దరఖాస్తులు 63 జూన్ 20 తేదీవరకు తీసుకొనబడును.

అయిదు సం॥ల ఇంటిగ్రేటెడ్ బి. టెక్ కెమికల్ ఇంజనీరింగ్ మరియు ఎం. టెక్ కెమికల్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం మరియు నాలుగు సం॥ల ఇంటిగ్రేటెడ్ బి. ఫార్మ & ఎం. ఫార్మ డిగ్రీకోర్సులకు మొదటి సంవత్సరం ప్రవేశములకు ఇతర రాష్ట్రములందలి విద్యార్థులకు రిజర్వుచేయబడిన సీట్లు దిగువ తెలుపబడినవి:

(i) అయిదు సం॥ల ఇంటిగ్రేటెడ్ బి. టెక్ కెమికల్ ఇంటనీరింగ్ మరియు ఎం. టెక్ కెమికల్ ఇంజనీరింగ్‌యొక్క మొదటి సం॥రము.

రాష్ట్రంపేరు	రిజర్వ్‌చేయబడిన సీట్లు
బీహారు ...	2
ఒరిస్సా ...	2
మద్రాసు ...	1
ఇతర రాష్ట్రములు	1

(ii) నాలుగు సం॥ల ఇంటిగ్రేటెడ్ బి.ఫార్మా మరియు ఎం. ఫార్మా డిగ్రీ కోర్సులయొక్క మొదటి సంవత్సరము (ఆహారము, (డ్రగ్స్ మరియు నీరు లేక ఫార్మస్యూటికల్స్ తయారు చేయుట మరియు స్పెషల్ సబ్జక్టులు)

ఆరు (6) సీట్లను ఈ దిగువ తెలిపిన రాష్ట్రములకు కలిపి కేటాయించబడినవి:

అస్సాం, పశ్చిమ బెంగాల్, జమ్ము మరియు కాశ్మీర్, బీహార్, ఒరిస్సా, మైసూర్ మరియు యూనియన్ టెరిటరీలు.

ప్రవేశమునకు కావలసిన కనీసనిర్వర్తనలు:

1. బి. టెక్ కెమికల్ ఇంజనీరింగ్: ప్రీయూనివర్సిటీ/వాయ్యర్ సెకండరీ పరీక్ష యందు ప్యాసు లేక దానికి సమానముగా గుర్తింపబడిన పరీక్షలో I లేక II క్లాస్‌లో లెక్కలు మరియు III-వ పార్టులో ఫిజికల్ సైన్సులను అప్షనల్ సబ్జక్టుగాను లేక ఆ పరీక్షలో మొదటిసారే ప్యాసుగుచు కనీసం ఫిజికల్ సైన్సునందు డిస్టింక్షన్ పొందివుండ వలెను.

ఈకోర్సు కాలపరిమితి ఐదు సంవత్సరాలు.

2. ఎం. టెక్ కెమికల్ ఇంజనీరింగ్: ఈ యూనివర్సిటీకి చెందిన బి.టెక్ గ్రాడ్యుయేట్లు. ఈ కోర్సుయొక్క కాలపరిమితి 18 వెలలు.

3. నాలుగు సం॥ల ఇంటిగ్రేటెడ్ బి.ఫార్మాయొక్క మొదటిసంవత్సరము: ప్రీయూనివర్సిటీ/వాయ్యర్ సెకండరీ పరీక్ష యందు ప్యాసు లేక ఫిజికల్ సైన్సు అప్షనలుగా పొంది, దానికి సమానమని గుర్తింపబడినపరీక్ష, I లేక II-వ తరగతిలో లెక్కలు లేక బైలాజికల్ సైన్సులను ఇతర అప్షనల్సుగాను లేక ఆ పరీక్షలో మొదటిసారిగ ప్యాసుగుచు, ఫిజికల్ సైన్సునందు కనీసపు డిస్టింక్షన్ పొంది ఉండవలెను.

4. ఎం. ఫార్మా (ఆహారం, (డ్రగ్స్ మరియు నీరు లేక ఫార్మస్యూటికల్స్ తయారుచేయుట స్పెషల్ సబ్జక్టు)

ఈ యూనివర్సిటీ యొక్క బి. ఫార్మలో గ్రాడ్యుయేట్లు లేక ఇతర యూనివర్సిటీలో ఇందుకు సమానమని గుర్తింపబడిన అర్హతలో I లేక II-వ క్లాసు. ఈ కోర్సు కాలపరిమితి ఒక సంవత్సరము.

ఏ రాష్ట్రమునుండిగాని అర్హతలు గల అభ్యర్థులు కావలసినంతమంది రాకున్నచో అందుకై కేటాయించబడిన సీట్లు ప్రక్క ప్రాంతరుందిలి అభ్యర్థులకు కేటాయింపబడును.

దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టసులు ప్రిన్సిపాల్ (హోదాపేర), ఆంధ్రా యూనివర్సిటీ కాలేజి, వాల్తేరు వారికి యీ దిగువతెలుపబడినవాటిని జతపరిచి వ్రాయవలెను.

(i) స్వంత చిరునామా వ్రాసి, పోస్టు బిళ్లలు (50 నయాపైసలు) అంటించిన 10" × 4" సైజుగల కవరు, మరియు

(ii) దరఖాస్తు ఫారము మరియు ప్రాస్పెక్టస్ ఖరీదుక్రింద రు. 1/- (ఒకరూపాయి మాత్రము) ప్రిన్సిపాల్ ఆంధ్రయూనివర్సిటీ కాలేజీలు, వాల్తేరు వారిపేర (హోదాపేర) వాల్తేరు పోస్టాఫీసుకు అందు లగున పోస్టల్ ఆర్డర్.

పై రెండింటిని జతపర్చిన దరఖాస్తులు గమనింపబడవు. దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయు చిత్రములు 63 మే 20-వ తేదీతరువాత గమనింపబడును.

(సం) ఎస్. వెంకటరామన్,
ప్రిన్సిపాల్.

వచ్చే ఏడాది ఎమ్.సి.సి. జట్టు రాక

అనధికార టెస్ట్ పోటీలకు సూచన

బొంబాయి, మే 25: వచ్చే ఏడాది ఆరంభంలో భారత్‌లో పర్యటన కై తమ మేటి (క్రికెట్) జట్టును పంపే విషయమై ఎమ్. సి సి. (ఇంగ్లండు) ఆలోచిస్తున్నదని, నాలుగేసి రోజులపాటుసాగే అనధికార టెస్ట్‌పోటీలో పాల్గొనేందుకు సంసిద్ధతను తెలుపుతున్నదనీ భారత క్రికెట్ కంట్రోలుబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. చిదంబరం నేడిక్కడ వెల్లడించారు.

ఈ సందర్భంలో ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవన్నారు.

ప్రస్తుతపు కార్యక్రమం ప్రకారం ఐదు టెస్టు మ్యాచీలు, ఐదు మామూలు మ్యాచీలు జరుగగలవని ఆయన వెల్లడించారు.

ఆర్. టి. సి. కి వెంకట్రామయ్య కప్

తణుకు బాస్కెట్‌బాల్ పోటీల ఫలితాలు

తణుకు, మే 22: విడదవోలు వేంకటరామయ్య మెమోరియల్ అఖిల భారత్ బాస్కెట్ పోటీలో పైనలులో హైదరాబాద్ ఆర్. టి. ఆర్. సి. గుంటూరు టీముపై 58-43 పాయింట్లతో ఓడించివేసింది.

టోర్నమెంటు వివరాలు దిగువ తెల్పబడినవి.

తిమ్మరాజు ప్రోత్సాహం

తణుకు" ఆంధ్రా ఎమెచ్యూర్సుఅసోసియేషన్' ఆధ్వర్యమున ఆరవ నిడదవోలు వెంకట్రామయ్య మెమోరియల్ "ఫ్లడ్ లైట్" బాస్కెట్‌బాల్ టెలపోటీలు 16 వ తేదీన ఉదయం స్థానికపాఠశాల ఆవరణలో జాతీయపతాకమును శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు గారు; ఆంధ్ర ఎమెచూర్సు అసోసియేషన్ పతాకాన్ని ఆ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కోటీశ్వరరావు నిడదవోలు వెంకట్రామయ్య గారి ఫోటోను స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వల్లయ్యనాయుడు ఆవిష్కరించి పోత్సహించడంతో ప్రారంభించింది. ఆంధ్రరాష్ట్ర ఆటగాడు. కొప్పూరు సర్కిల్ డిప్యూటీ పోలీసు సూపరింటెండు శ్రీ గోఖలే ఆటలకు ప్రారంభోత్సవముచేసిరి. దీనికి ముందుగా ఎసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మృత్యుంజయరావు మాట్లాడుతూ పోటీదారులు ప్రస్తుత దేశీయుల దృష్ట్యా ఎక్కువ క్రమశిక్షణలో మెలగి జయాపజయములను లెక్కచేయకుండా మెలగాలన్నారు.

16 వ తేదీ ఉదయం జరిగిన ఎగ్జిబిషన్ పోటీలో రైజింగ్‌స్టార్స్, ఏలూరును ఓడించిరి. సాయంత్రము ఒలింపిక్ అసోసియేషన్ శ్రీ కాకుళంవారిని 80-37 పాయింట్లతో "కాకతీయ బాస్కెట్‌బాల్ క్లబ్ వరంగల్" ఓడించిరి,

17 వ తేదీ ఉదయం శ్రీ సత్యనారాయణ స్పిర్టెడ్ తణుకువారు రాయల్ ఫైన్సును 65-31 పాయింట్లు తేడాతో ఓడించిరి. గుంటూరు, రైజింగ్ స్టార్సును 82-52పాయింట్లతో ఓడించిరి.

18 వ తేదీన గుంటూరు, "విక్టరీ స్పోర్ట్స్ గ్రౌండు హైదరాబాద్"ను 66-62 పాయింట్లతో ఓడించిరి. ఈ పోటీ మొదటి నుంచి చాలా ఉత్సాహపూరితముగా జరిగెను 'ఇ. బి. ఏ. ఏలూరు" పామర్రుకోట'నుగర్స్" వారిని 81-40 పాయింట్లతోను, కాకతీయ బాస్కెట్‌బాల్ క్లబ్ వరంగల్, శ్రీ సత్యనారాయణ స్పిర్టెడ్ 72-74 పాయింట్లతో ఓడించిరి.

సాయంత్రము జరిగినపోటీలో ఆర్. టి. ఆర్; సి. హైదరాబాద్ మాంబలం మద్రాసువారిని 72-57 పాయింట్లతో ఓడించిరి. తరువాగ్ సెంట్రల్ రైల్వేసికింద్రాబాద్ రైజింగ్ స్టార్స్ "బి" ని 83-50 పాయింట్లలోను; ఆర్. టి. ఆర్. సి. హైదరాబాద్-యంగ్ స్పర్డు తణుకువారిని 110-48 పాయింట్లతోను ఓడించిరి. 19 వ తేదీ ఉదయం సెమీఫైనల్స్‌లో రెండుసంవత్సరములనుంచి ఎజయురైన "సెంట్రల్ రైల్వేసికింద్రాబాద్" వారిని 76-43 పాయింట్లతో ఆర్. టి. ఆర్. సి. హైదరాబాద్ వారు నోడించిరి. గుంటూరువారు, వరంగల్‌వారి 82-51 పాయింట్లతో ఓడించిరి. వాయంకాలము ఫైనల్సు హైదరాబాద్ ఆర్. టి. ఆర్. సి వారికి; గుంటూరు వారికి జరిగినది.

ఈపోటీ చాలా ఉత్సాహపూరితముగ, ఉద్రేకంగా జరిగింది. చివరకు ఆర్. టి.ఆర్.సి. 58-43 పాయింట్లతో గెలుపు సాధించిరి.

ఈ ఫైనల్సును శ్రీ మర్రి చెన్నారెడ్డి శ్రీ వెంకటరావు (ఖమ్మంజిల్లా పరిషత్తు అధ్యక్షుడు తిలకించారు. బహుమతి ప్రధానోత్సవ సమావేశమునకు శ్రీ పుంగళరావు వహించారు.

కార్యదర్శి ఆర్. యస్. శర్మ తణుకులో "రెండవ స్టేడియం" కట్టించవలసిందనీ; దానికి అగు ఖర్చు" స్థానిక కౌన్సిల్ నుంచి ఇప్పించవలసిందని కోరిరి.

అనంతరము శ్రీ మర్రి చెన్నారెడ్డి పోటీలో గెలుపొందినవారికి రజత పాత్రలను అందజేశారు.



ప్రపంచ ఆరోగ్య మహాసభ 16 వ సమావేశం ప్రస్తుతం జినీవాలో జరుగుతోంది. మహాసభ తాలూకు పరిపాలన, ఆర్థిక శాసనవ్యవహారాల ఉపసంఘం ఈ24 వ తేదీన సమావేశమైనప్పటిచిత్రం. ప్రపంచఆరోగ్య సంస్థలో సభ్యత్వంకల 120దేశాలకుచెందిన 400 మంది ప్రజారోగ్య నిపుణులు సమావేశానికిహాజరయ్యారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం మే 28

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 వస్తుతాంశం 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-30 సుగం సంగీత్ ఎస్. వి. సంపత్ కుమార్ 7-45 శాస్త్రీయ సంగీత్ 8-15 విజయవాడ ప్రసారం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం భారీ విద్యుత్ పరికరాలు ప్రసంగము 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 నాట్యగోష్ఠి నిలయ విద్వాంసులు 1-40 హిం. వా. 2-00 బి వరె 2-10 ఉ. వా. 2-20 బి వరె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు కార్యక్రమ వివరణ 6-05 (సాం. వా. 6-20 సుగం సంగీత్ 6-30 వనరవాణి 7-15 కన్నడ శ్రోతలకు 7-30 బి వరె 7-45 రేడియో వార్తావాహిని 8-00 శ్రోతల కోరినపాటలు 8-30 జి: మీవాక్ 8-55 నేటి విశేషం 9-15 ఉ. వా. 9-30 బ్రహ్మానందు నాటిక డా. ఎస్. వి. రామకృష్ణమాచార్య 10-35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(49.02 మీటర్లు.)

ఉ॥ 6-30 బి వరె 7-45 ప్రసార సమాప్తి.

(89.42 మీటర్లు.)

8-00 ఎ వరె 9-00 ప్రసారసమాప్తి.

(42. 02 మీటర్లు)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వరె 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్య కార్యక్రమం 7-45 ఎ వరె 9-15 భారతదేశం చైనా భూతం 9-30 ఎ వరె 10-35 వాతావరణ సూచన జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: రామచంద్రాష్టకం 6-55 సూక్తిముక్తావళి 7-15 నేటి విశేషం 7-20 చతురంగము కదంబ కార్యక్రమము 7-30 మానిక్‌వర్మ 8-15 దేశభక్తి గేయాలు 8-30 శిష్ట బ్రహ్మాయ్య శాస్త్రి: వయోలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 వనితా వాణి స్త్రీల కార్యక్రమం 1-30 భారతదేశం చైనాభూతం రూపకం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 (సాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సాహిత్యసంధిని (హైదరాబాద్‌నుండి రిలే) 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్‌నుండి రిలే) 8-00 పాంచజన్యం రూపకము 8-30 కృష్ణలత శ్రోతలకోరిన పాటలు 8-55 నేటి ముఖ్యాంశములు 9-15 భారతదేశం-చైనా భూతము 9-30 నాటిక (హైదరాబాద్‌నుండి రిలే) 10-35 వాతావరణ సూచన, జనగమన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రొదల్‌గర్ 7-00 అరుళ్ వాక్కు: మత గ్రంథపఠనం 7-05 వాద్యసంగీతము 7-10 నేటికార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 శేయిది కురిప్పుగల్ 7-35 మహారాజపురం నిశ్చబ్ధ అయ్యర్ 7-45 రేడియో శెయిదిమ.ర్ 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మాదర్‌నిగష్చి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన 2-00 త. వా. 2-10 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 చెంబై నారాయణన్ 6-05 ప్రాంతీయ వా. 6-20 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 చిత్రగానం 7-45 తిరుచ్చివరె 9-00 సంగీతమాల 9-15 దేశభక్తి (హిందీ) పాటలు 9-30 ఉయిర్-నిత్రై (తమిళం) నాటిక 9-45 కనిమోళి తేవీర్ స్వీయకవి: భారతి నుండరం 10-00 సంగీతామృతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 6-40 ఆం. వా. 6-45 ఎ వరె 7-15 సంగీతమంజరి 7-30 ఎ వరె 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ప్రసార సమాప్తి 1-00 కదంబం 1-15 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ 6-35 చెంబైనారాయణన్ 7-15 గోటువాద్యం నిలయవిద్వాంసుడు 7-30 (తమిళం) ప్రసంగం 7-45 మద్రాస్ ఎ వరె 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం చైనా భూతం 9-30 గుండమ్మకథ రేడియో నాటిక శబ్దచిత్రం (తెలుగు) 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

సోమాలియాకు చైనా ఆయుధాలు

ఒడింగా ఆరోపణ: సోమాలీమంత్రి ఖండన

అడిస్ అబాబా, మే 24: ఇటీవల సోమాలియాకు చైనా ఆయుధాలు ఆపరిమితంగా చేరాయని కెన్యాపట్ల ఉత్తర సరిహద్దు విషయమై సోమాలియా 'యుద్ధనౌకలు' పంపే ప్రమాదం ఉందని ఇటీవల కెన్యాపార్లమెంట్ తెలుపుతున్నది.

ఆఫ్రికా అధినాయక సమావేశానికి హాజరయ్యే పరిశీలక ప్రతినిధివర్గనాయకుడు, కెన్యా ఆఫ్రికన్ జాతీయసమాజ ఉపాధ్యక్షుడు శ్రీ ఒగింగ్‌ఒడింగా ఒక లిఖిత పూర్వకవిజ్ఞప్తి పత్రంలో కెన్యాకు వ్యతిరేకంగా విదేశాల సోమాలియాకు సహాయం చేస్తున్నారని పేర్కొన్నారు.

వారు చైనా పేరును ప్రత్యేకం ఎత్తలేదు సోమాలియాకు సహాయపడుతున్నవారు తమ ఆటలను కట్టిపెట్టకపోతే వాటిని బైటపెడతామని వారు హెచ్చరించారు.

సోమాలీ విద్యామంత్రి శ్రీ యూనస్ ఇస్మైల్ సమాతర్ సోమాలియాకు విదేశ ఆయుధాలు అందినట్టు శ్రీ ఒడింగా చేసిన ఆరోపణను ఖండించారు. ఆఫ్రికా అధినాయక సమావేశం తొలుకు సంఘంకాని సమితి సంఘంకాని ఈ విషయమై దర్యాప్తుచేసుకోవచ్చునని వారన్నారు.

ఎన్నడూ లేనంతగా బ్యాంకు డిపాజిట్ల వృద్ధి

రిజర్వుబ్యాంకు నివేదిక

బొంబాయి, మే 24: బ్యాంకు డిపాజిట్లు యిదివరలో ఎన్నడూ లేనంత ఎక్కువగా వృద్ధి చెందటం, పరపతి, పెట్టుబడుల బాగా విస్తరించటం 1962 లో భారతీయ బ్యాంకుల కార్య విధానంలోని ప్రధానాంశాలైనట్టు 1962 లో బ్యాంకింగ్ కార్యకలాపాల పురోభివృద్ధిపై రిజర్వుబ్యాంకు నేడు ప్రకటించిన నివేదిక తెలుపుతున్నది.

1962 లో షెడ్యూల్డ్ బ్యాంకుల్లో డిపాజిట్లు రు. 233 కోట్లకు (13.7 శాతం) పెరిగాయి. 1961 లో యిది రు. 168 కోట్లు (11 శాతం.)

1962-63 లో లోటు దాదాపు వద్ధతి బాగా విస్తరించటం, 1961 తో పోలిస్తే డిపాజిట్లపై వడ్డీరేట్లు పెంచటం, ఉపకార్యాలయాలు (బ్రాంచీలు) విస్తరణ మొదలైన చర్యలు బ్యాంకు డిపాజిట్లు ఎక్కువగా వృద్ధి చెందటానికి దోహదం కలిగించినట్లు భావిస్తున్నారు.

61-వ జన్మదినోత్సవం జరుపుకున్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్

టెలిఫోన్ల అభివృద్ధి

నాల్గవప్రణాళికకార్యక్రమం: జగ్జీవన్ రామ్ వివరణ

త్రివేండ్రం, మే 25: చతుర్థ ప్రణాళికాకాలంలో చందాదారులు స్వయంగా నంబరును త్రిప్పి టెలిఫోను ద్వారా మాట్లాడే విధానంతో రాష్ట్ర రాజధానులను, న్యూఢిల్లీ, తదితర ముఖ్య పట్టణాలతో కలపటం సాధ్యం కావచ్చునని ఆశిస్తున్నామని కేంద్ర రవాణా, తపాలాశాఖల మంత్రి శ్రీ జగజ్జీవన్ రాం నేడిక్కడ వెల్లడించారు

ఇటీవలి తంతి, తపాలాశాఖ టెలీ-కమ్యూనికేషన్ శిక్షణా కేంద్రానికి ప్రారంభోత్సవం జరుపుతూ వారు ఈ విధానం ఢిల్లీ, ఆగ్రా మధ్య, లక్నో, కాన్పూరుల మధ్య ప్రవేశపెట్టబడిందని వారుతెల్పారు.

వచ్చే రెండు బడ్జెట్లలో కలకత్తా ఢిల్లీ, బొంబాయి నుద్రాసుల మధ్య ఈ విధానం ఏర్పాటు కావచ్చునని వారు తెల్పారు.

జబల్‌పూర్‌లో ఇటువంటి శిక్షణా కేంద్రం ఉన్నది. తూర్పు మండలంలో ఒకటి పశ్చిమ మండలంలో మరొకటి కూడా ఏర్పాటుచేయాలని పథకం వేసుకున్నట్టు వారు తెల్పారు.

ఇటీవలి సంవత్సరాలలో దేశంలో తపాలా టెలీ కమ్యూనికేషన్ సౌకర్యాలు బాగా అభివృద్ధి చెందాయని వారన్నారు.

బంగారుతీగెల ఎగుమతి

హైదరాబాద్, మే 25: స్వచ్ఛంద సేకరణ పథకములో పాల్గొన్న మిల్లర్లు, వర్తకులకు 1963 సంవత్సరములో మహారాష్ట్రి గుజరాత్ రాష్ట్రాలకు 15 వేల టన్నులవరకు బంగారు తీగెలు విక్రయం ఎగుమతికి పర్మిట్లు జారీ చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరుధాన్యము కొనుగోలు ఉద్యోగులకు, నెల్లూరు, వరంగల్లు నిజామాబాద్ జిల్లాల ధాన్యము కొనుగోలు తహశీల్దార్లకు అధికారము ఇచ్చారు.

చిలకలూరిపేట స్కూలు పూర్వవిద్యార్థి సభలు

చిలకలూరిపేట, మే 23: గుంటూరు జిల్లా చిలకలూరిపేట ఆర్. వి. ఎస్. పి. వి. ఎస్. హయ్యర్ సెకండరీపాఠశాల పూర్వ విద్యార్థిసంఘం దశమ వార్షిక మహాసభలు జూనెల 17, 18, 19 తేదీలలో జరిగినవి. మొదటిరోజు ఉదయం శ్రీ మురికిపూడి సత్యనారాయణాచార్యులు పతాకాన్ని ఎగురవేశారు. ప్రధానోపాధ్యాయుడు స్వాగతవచనాలు పలికారు. రాత్రి శ్రీ ఎం. గిరిధరరావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ పి. వెంకటసుబ్రహ్మణ్యం మాట్లాడాను. శ్రీ వింతల వీరారెడ్డి, శ్రీ వేణుమాధవ్‌గార్లు హాస్య, అనుకరణ ప్రదర్శనలిచ్చారు. డిండవరోజున శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సాహితీ సభ, రాత్రి శ్రీమతి వింజమూరి లక్ష్మీగారి పాటకచ్చేరి జరిగినవి. మూడవరోజు ఉదయం శ్రీ బాలిరెడ్డికి సన్మానము జరిగినది. శ్రీ జాస్తి వేంకటనరసయ్య శ్రీ బాలిరెడ్డికి సన్మాన పత్రము సమర్పించి తనవద్రములలో సన్మానించారు. శ్రీ ఆరె కృష్ణారెడ్డి రు 116 లు సహాయకరించారు. సాయంత్రం 'భువన విజయ మహాసభ' జరిగినది. అందులో శ్రీ బాలిరెడ్డి కృష్ణదేవరాయలుగ శ్రీ మాధవరాయశర్మ తిమ్మరుసుగనూ, శ్రీయుతులు ధూళిపాళ వేంకట సుబ్రహ్మణ్యం, కరుణశ్రీ, జనాబ్ షేక్ దావూద్ సాహెబ్, బృందావనం రంగాచార్యులు, బి. ప్రసన్న, మద్దులపల్లి సత్యనారాయణ శాస్త్రి, వంగపోలు ఆదిశేషయ్య, జాస్తి వేంకట నరసయ్యగార్లు అష్టదిగ్గజములుగ తమ పాత్రల నిర్వహించారు. జనాబ్ ఆదం సాహెబ్ పాటకచ్చేరి జరిపారు. సభికులకు శ్రీ మద్దిలక్ష్మయ్య విందు చేశారు.

తండ్రి కొడుకుల కొట్లాటలో స్త్రీ హత్య

కోదూరు, మే 26. తండ్రీ కొడుకుల తగాదాలో అడ్డంపోయిన ఒక స్త్రీ కత్తిపోటుకు గురయి చనిపోయిన సంఘటన తెలియవచ్చింది.

ఈ నెల 23 వ తేదీరాత్రి బుడుగుంటపాలెంలో వరెవు సుబ్బయ్య, ఆకున కొడుకు తగాదాపడుతున్నారట! కోపోద్రిక్తుడైన సుబ్బయ్య కొడుకుపైకి ఒక కత్తి విసిరినాడట. ఆ సమయంలో అడ్డంపోయిన పెరుగునాగమ్మ (55) అనే ఆమెకు కడుపులో కత్తి గుచ్చుకొని, ఆమె అక్కడికక్కడే మరణించిందని తెలుస్తోంది. కోదూరు సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ జి. నరసింహులు వెళ్లి సుబ్బయ్యను అరెస్టుచేసి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

వివాహం

మద్రాస్, మే 25: భీమవరం వాస్తవ్యులు శ్రీ కె. సి. జ్ఞానానందం దంపతుల తమ జ్యేష్ఠపుత్రుడు చి॥ భాస్కర దేవప్రసాద్‌కు ఏలూరు వాస్తవ్యులు శ్రీ ఎద్దర్లు హెచ్. నిగారి తృతీయకుమార్తె చి॥ డామెరి సువర్ణ రత్నాబాయితో 24 వ తేదీ ఉదయం 9 గంటలకు భీమవరం ట్రాన్స్‌ఫిగరేషన్ చర్చిలో వివాహం జరిపించారు. వధూవరులకు మిత్రులు పలువురు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

శ్రీలంక శిల్పాలు

క్లారెన్స్ ఫెర్నాండో
[ఎఫ్. ఎన్. ఎస్. విలేఖరి]

సింహళ దేశంలోని ప్రసిద్ధ సైజీరియా శిల్పాలు ఇంచుమించు లోనికి ప్రవేశించటం సాధ్యం కానటువంటి ఒక గుహలో ఉన్నాయి. ఇవి 5 వ శతాబ్దంలో నిర్మించిన కశ్యపరాజుకు ప్రియమైన 21 మంది సుందరీమణుల వర్ణచిత్రాలు. కశ్యపరాజు నాస్తికుడు, రక్తపాతానికి వెరువని దుష్టుడు. తండ్రిని సజీవంగా సమాధిచేసిన క్రూరుడు.

ఈ శిల్పాలకు ఉత్తర భారత్‌లోని ఖజారమో శిల్పాలకు లండన్ వెలువల హాంప్టన్ కోర్టు ప్యాలెస్‌లోని 8 వ హెన్రీ అంతఃపుర స్త్రీల వర్ణచిత్రాలకు పోలిక ఉన్నది.

గుహాంతర్భాగంలో చదునుచేసిన రాతిపై సైజీరియా వర్ణచిత్రాలను చిత్రించారు. అవి ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉండటానికి ఇదే ముఖ్యమైన కారణం. ఈ రాతికోటను నిర్మిస్తున్న తొలి రోజుల్లోనే చాలా భాగంపై వర్ణచిత్రాలను చిత్రీకరించారని కొంతమంది నిపుణులు భావిస్తున్నారు. ఈ కుడ్య చిత్రాలలో అంతఃపుర స్త్రీలు, వారి పరివారం కలు దేవాలయానికి పూల నజ్జలను తీసుకువెళ్లటం కానవస్తుంది. వీటిలో ఉన్న ప్రతి స్త్రీ ఒక పొడుగైన పరికిణీని, వంటివంపులు స్పష్టంగా తెలిసేటటువంటి నవ్వని పాట్టి చేతుల రవికను ధరించి యున్నది. వారి తలలపై కిరీటాలు, చెవులు చేతులకు, మెడ నిండా బంగారు నగలు ఉన్నాయి.

మోకాళ్ళ కింద మబ్బులను చిత్రించారు. రాజు దృష్టిలోకాని చిత్రకారుల దృష్టిలోకాని ఆ స్త్రీలు దేవతలుగా పూజలందుకున్నట్లు వీనివల్ల తెలుస్తున్నదని కొంతమంది నిపుణులు అంటారు. సింహళ కళాఖండాలలో ఇవి అతి ప్రాచీనమైనవి. ఇందులోని స్త్రీల వదనాలు సిరులైన ఆర్యజాతి స్త్రీల ముఖాలను పోలివున్నాయి. కోముఖం, దళపతి పెదిమల, తిన్ననినాసిక, తిన్ననిమడుదుకల స్త్రీలు ఈ చిత్రాలలో కనబడుతున్నారు.

నునుపు, ఎఱుపు, ఆకుపచ్చ రంగులతో చిత్రకారులు సీటిపేశారు. కాని ఎక్కడా నీలాన్ని వాడలేదు. ఈ రంగులు కళ్లకు మిరుమిట్లు కొల్పేంత ప్రకాశమానంగా ఉన్నాయి. దూరంనుంచిచూస్తే మామూలుగానే కనబడతాయి. ప్రత్యేకమైన ఆధునిక పద్ధతిలో ఈ రంగులను వేశారు.

సైజీరియాకోటను కశ్యపరాజు 18 ఏళ్ల పాటు అచట దర్బారును నడిపినప్పుడు నిర్మించారు. దీని నిర్మాణం ఇంజనీర్లకు, వాస్తుశాస్త్రజ్ఞులకుకూడా నిన్నటియాన్ని కల్గిస్తుంది. దీని రాతిసిమవులు చుట్టూవున్న ఆడవికి 600 అడుగుల ఎత్తున ఉన్నాయి. ఈ అడవి ఇదివరలో తోటల, ఉద్యానవనాలు, నౌకావిహారాలకు నిలయం. రాజభవనం ఈశిలపైనఉన్నది.

దీని నిర్మాణం గురించి చరిత్రకారులు, పరిశోధకులు ఒక కథను చెప్తారు.

కశ్యపుని తండ్రి దాతుసేన రాజుకు ఇద్దరు భార్యలు. వారిల

ప్రతి పౌరుడూ ఒక సైనికుడే: పిడులపై నెహ్రూ ఉద్బోధ

చైనా సవాలును ఎదుర్కొనడానికి సర్వసంసిద్ధులు కావాలని హెచ్చరిక

బొంబాయి, మే 25: భారత్‌పై చైనా దురాక్రమణను తుడిచిపెట్టేవరకు భారత ప్రజ విశ్రమించరని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ నొక్కి వక్కాణించారు.

"మన హిమాలయాలు" ఎగ్జిబిషన్‌వద్ద ప్రత్యేక సైనికదళాల ప్రదర్శనంజరిగినమీదట శ్రీ నెహ్రూ ముచ్చటిస్తూ రక్షణ పటిష్టతను వృద్ధిపరచడంద్వారా చైనా దురాక్రమణను విదుర్కొనే దుకై సన్నాహాలు రోజురోజుకు తీవ్రమౌతున్నవన్నారు. అయితే ఇది చాలదని, యుద్ధరంగంలోని సైనికులతోడుగా ప్రతి పౌరుడూ తానూ ఒక సైనికుణ్ణి భావించి, తన విధానాలను ధైర్యంగా, దృఢదీక్షతో నిర్వహించి దురాక్రమణవరులకు బెదురుపుట్టించాలని ఉద్బోధించారు.

చైనా దాడికి భారత్ తలవొగ్గారదంటూ పెకింగ్ సవాలును అన్ని విధాలుగా ఎదుర్కొనడానికి సమాయత్తం కావాలన్నారు.

స్వల్ప వివాదాలకు స్వస్తిచెప్పి దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఐక్యత పెంపొందించుకోవలసిందని ప్రజలను ఉద్బోధించారు.

గోవా విందర్శన గురించి ప్రస్తావించి గోవనులు కష్టించి పనిచేసికొనవలసి వస్తుందన్నారు. గోవా అభ్యుదయమే భారత్ అభ్యుదయమన్నారు.

కేంద్ర సమాచార ప్రసారశాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి కూడా "మన హిమాలయాలు" ఎగ్జిబిషన్ చూశారు. సైనిక ప్రదర్శనంకూడా తిలకించారు.

ప్రదర్శకుల అరెస్టు

శ్రీ నెహ్రూ "మన హిమాలయాలు" ఎగ్జిబిషన్ చూస్తున్న సమయంలో, ఆవల ప్రదర్శకులు జరిపిన వారిలో 20 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలోనే బరౌని, కొయలీ నూనెశుద్ధి కర్మాగారాలను పాలకు 20 లక్షలమంచి 30 లక్షల టన్నుల వరకూ ముడిచమురును శుద్ధి చేసేందుకు వీలుగా ఈ విస్తరణ కార్యక్రమం కొనసాగుతుంది. 1961 లో భారతదేశానికి రష్యా ఇచ్చిన రు 59 కోట్ల 53 లక్షలు అప్పులో ఖర్చు పెట్టుకోకుండా మిగిలి ఉన్న మొత్తాన్ని ఈ విస్తరణ కార్యక్రమానికి అవసరమైన విదేశీ ద్రవ్యం క్రింద వాడుకొనటం జరుగుతుంది.

కొయలీ శుద్ధి కర్మాగారానికి ఈ 11 వ తేదీనే ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. రష్యా సహాయంతో ఇది నిర్మించబడుతోంది. దీనికి కావలసిన యంత్రాలు మొదలైన వాటి సరఫరాను గురించి త్వరలోనే కాంట్రాక్టుకు దురుతుగదని కూడా అనుకుంటున్నారు. 1964 ఆఖరికి ఈ కర్మాగారంలో ఒకభాగం నిర్మాణం పూర్తి అవుతుంది. ఆ తరువాత ఆరునెలల్లో ఇంకో భాగాన్నికూడా పూర్తిచేస్తారు.

కేరళలోకొట్టే సూక్ష్మయంత్ర కర్మాగారానికి కావలసిన విదేశ ద్రవ్యపు సొకర్యాలు కూడా ఈ ఒప్పందాలలో పేర్కొనబడ్డాయి. 1957 నవంబరులో భారత్‌కు రష్యా ఇచ్చిన రు 59 కోట్ల 53 లక్షలు అప్పులో ఖర్చు కాకుండా మిగిలిఉన్న మొత్తాన్ని ఇక్కడ ఉపయోగిస్తారు.

డ్రైవింగ్‌లో నెహ్రూ నిపుణత

పూంబాయి, మే 25: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ డ్రైవింగ్ పరీక్షలో పాల్గొని, రెండవ ప్రయత్నంలో ఉత్తీర్ణులయ్యారు. "మన హిమాలయ ప్రదర్శనమును చూడడానికి పోయినప్పుడు ఆయన ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. అక్కడ "నువ్వు మంచిడ్రైవర్‌వు అవునో కాదో చూచుకో" అనే బల్ల కనపడింది. శ్రీ నెహ్రూ అక్కడికివెళ్లి తన డ్రైవింగ్ నేర్పును పరీక్షకు పెట్టుకున్నారు. మొదటి సారి స్కోరు. 88 గా ఉంది. నేర్పు తక్కువ డ్రైవర్ స్కోర్ అది.

అప్పుడు శ్రీ నెహ్రూ "నేను ఇంత వరికి మాలిన డ్రైవరుగా" అని మళ్లీ పరీక్షలో పాల్గొన్నారు. అప్పుడు స్కోరు .37 గా ఉంది. ఇది మంచినేర్పుకు గుర్తు.

ఈసారి "నా నేర్పు బాగా కనిపించింది." అని శ్రీ నెహ్రూ అన్నారు.

హైదరాబాద్‌కు లాల్ బహదూర్ శాస్త్రి రాక

హైదరాబాద్, మే 24: దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి భారీపరిశ్రమలమంత్రి శ్రీ పి సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ సహాయమంత్రి శ్రీ అంగేశ్, మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ ఈ నెల 30 న ఇక్కడికి రానున్నారు.

శ్రీ కామరాజ్ 26 వ తేది సాయంత్రం వచ్చి ముఖ్యమంత్రి కుమార్తె వివాహమునకు హాజరై 29 వ తేదీన తిరిగి వెడతారు.

దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఢిల్లీనుంచి విమానములో 27 న వచ్చి 28 వ తేదీన తిరిగి వెడతారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ మద్రాస్‌నుండి విమానములో 26 న వచ్చి 27 న మరల మద్రాస్ వెడతారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప బెంగుళూరునుండి 26 న వచ్చి 29 న బెంగుళూరుకు తిరిగి వెడతారు. వీరందరికి రాజధానిలో విడిది ఏర్పాట్లు చేశారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గౌరవార్థం మే 16 వ తేదీన ఇరాన్ రాజు సతీసమేతంగా హోలిస్థాన్ రాజభవనంలో విందు చేశారు. రాష్ట్రపతితోపాటు ఇరాన్ రాజదంపతులను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు. —యు. పి. ఐ.

అరటన్ను బంగారం కైంకర్యం

లండన్, మే 25: ఇక్కడి ఫిన్స్ బరీలోని ఒక బంగారపు గిడ్డంగిమీద ముగ్గురు మునుగు మనుషులు నిన్న దాడిచేసి అరటన్ను బంగారంతో ఒక నాన్‌లో ఉడాయించారు. వీరు అపహరించుకొనిపోయిన 40 బంగారపు కడ్డీల విలువ 250 వేల స్టెర్లింగ్‌కు పైగా ఉంటుందని అంచనా వేశారు. ఒక్కొక్క కడ్డీ సుమారు 28 పౌన్లు తూగుతుంది. వీరు శరవేగంతో గన్‌పిన్‌గా పని ముగించుకొని, 55 ఏళ్ల వయసున్న గిడ్డంగి కాపలాదారును ఒక్కణ్ణిచేసి ఈ మునుగు మనుష్యులు పారిపోయారు.

కోజ్లోవ్ ఆరోగ్యం

మాస్కో మే 25: రష్యా కమ్యూనిస్టు పార్టీ వాయకుడు శ్రీ కోజ్లోవ్ ఈ మధ్య పడిన జబ్బునుంచి కోలుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఆయనకు వచ్చిన పక్షవాతం తగ్గిందని, ఇప్పుడు నిత్యస్పృహలో వుంటున్నారని, అందువల్ల ఆయన పూర్తిగా కోలుకోవచ్చునని డాక్టర్లు భావిస్తున్నారు.

ట్రాక్టరుతో హౌరాఎక్స్‌ప్రెస్ఢీ: ముగ్గురి దుర్మరణం

నవాబ్ పాలెం, తాడేపల్లిగూడెం మధ్యన దుర్ఘటన

విజయవాడ, మే 26: విజయవాడ-నూజివీడు సెక్షన్‌లో నవాబ్‌పాలెం; తాడేపల్లిగూడెంలమధ్య నిన్న ఉదయం లెవెల్ క్రాసింగ్ దాటుతున్న ట్రాక్టరును మద్రాసుకు పోయే హౌరా ఎక్స్‌ప్రెస్ ఢీకొన్న ఫలితంగా ట్రాక్టరు డ్రైవరుతో సహా ముగ్గురు మరణించారు.

ఈ లెవల్ క్రాసింగ్‌వద్ద కాపలామనిషి ఎవరూలేరు.

ట్రాక్టరు డ్రైవరు అక్కడి కక్కడే మరణించాడు. ట్రాక్టరుపైన కూర్చొన్న మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారికి రైల్వేసిబ్బంది ప్రథమ చికిత్సచేసి తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి చేర్చగా, ఆస్పత్రిలో ఇద్దరు చనిపోయారు. మూడవ వ్యక్తి కోలుకుంటున్నట్లు తెలుస్తోంది.

ఈ ప్రమాదంలో చనిపోయినవారి దగ్గరి బంధువులకు, గాయపడినవారికి ఉచితంగా కొంతడబ్బు (ఎక్స్‌గ్రేషియా) చెల్లించే ఏర్పాటును దక్షిణ రైల్వేఅధికారులు చేశారని తెలిసింది. ఈ ప్రమాదం ఫలితంగా హౌరా ఎక్స్‌ప్రెస్ 90 నిముషాలు ఆలస్యంగావచ్చింది. ఈ ప్రమాద కారణాల విషయమై దర్యాప్తు చేసే నిమిత్తము రైల్వే అధికారులసంఘం ఒకటి నియమించబడినదని తెలుస్తోంది. రైలులోని ప్రయాణీకులుగాని, రైలు నడిపే సిబ్బందిగాని ఎవరూ గాయపడలేదని మద్రాసు నుండి దక్షిణరైల్వే అధికారులు ప్రకటించారు.

లారీ బోల్తా కొట్టి ఒకని మరణం 5 గురికి గాయాలు

హైదరాబాద్, మే 24 : నిజామాబాద్‌కు 13 మైళ్ళ దూరంలో నిన్న లారీ ఒకటి తలక్రిందైనందున ఒకరు చనిపోయినట్లు, అయిదుగురు గాయపడినట్లు ఇక్కడికి వర్తమానము వచ్చింది. లారీ డ్రైయివర్‌కు కూడా గాయాలు తగిలాయి. ప్రమాద స్థితిలో నిజామాబాద్ ఆస్పత్రిలో చేర్చారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హంగరీలో మతసమస్య: వాటికన్‌తో ఒప్పందం

రోం, మే 25: హంగరీతో మత సమస్యను గురించి వాటికన్‌కు హంగరీ ప్రభుత్వానికి నష్టందము కుదిరినట్లు, వివరాలు జూన్‌లో తేబ్రుక్‌మన్నట్లు ఇటలీ వార్తాసంస్థ తెలియజేస్తోంది. అయితే తగాదాకు అసలు కారణమైన కార్డినల్ జోసఫ్ మిండ్‌జంటి భవితవ్యము ఏమైందీ ఇంకా తెలియరావడములేదు.

కృశ్చేవ్‌కు కాస్త్రో ఆహ్వానం

రష్యాప్రధాని అమోదం

మాస్కో, మే 25 : క్యూబాకు రావలసిందిగా ప్రధాని డా. కాస్త్రో అందజేసిన ఆహ్వానాన్ని రష్యాప్రధాని శ్రీ క్రుశ్చేవ్ అమోదించారు.

రష్యాలో డా. కాస్త్రో పర్యటన పూర్తి అయింది. ఈ సందర్భంలో నిన్న ఒకసమిష్టి ప్రకటన వెలువడింది. అందులో రష్యా, క్యూబా సంరక్షణకు తీసివేయబోయే ఇచ్చినట్లు పేర్కొనబడింది.

తాను ఇచ్చిన వాగ్దానాలకుదాటి అమెరికా గనుక క్యూబామీద దాడిచేస్తే, తన సర్వశక్తులతో రష్యా క్యూబాను సంరక్షిస్తుంది అని ఈ ప్రకటనలో విశదం చేయబడింది.

అనంతపురంలో చోరీకేసు

నేరస్థునికి 6 నెలలు శిక్ష

అనంతపురం, మే 26 : ఈనెల 16 వ తేదీ రాత్రి యిక్కడ ఒక వడ్డీ వ్యాపారి యింటిలోని రు 42 వేల దొంగిలించినందుకు రషీద్‌ఖాన్ అనే వ్యక్తికి స్థానిక మేజిస్ట్రేటు 6 నెలలు శిక్షవిధించారు.

రషీద్‌ఖాన్ వడ్డీవ్యాపారి యింటిలోనే వుంటూ, పైమొత్తాన్ని దొంగిలించి దాచి వుంచాడు. మొత్తంలోంతా వత్తాతీయ బడ్డ నది. ఈనెల 22 న డివిజనల్ మేజిస్ట్రేటు కోర్టులో రషీద్‌ఖాన్ తాను నేరము చేసినట్లు ఒప్పుకున్నాడు. (స్వ. వి.)

రాజధాని వార్తలు

ప్రాంతీయ సైన్యం సలహా సంఘం

జె. బి. ముత్యాలరావుకు సభ్యత్వం

హైదరాబాద్, మే 25 పార్లమెంటు సభ్యుడు శ్రీ జె. బి. ముత్యాలరావును ప్రాంతీయ సైన్యము, లోక్ సహాయక సేనలకు సంబంధించిన విషయాలలో సలహా ఇవ్వడానికి రక్షణమంత్రిత్వము ఏర్పాటు చేసిన సలహా సంఘం సభ్యులుగా నియమించారు.

కార్మిక సలహాసంఘం

హైదరాబాద్, మే 25: ఆంధ్రప్రదేశ్ వాణిజ్యమండలుల సమాఖ్య అభ్యర్థనను పురస్కరించుకొని ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో కార్మిక సలహా సంఘంలో యిద్దరు సభ్యులను ప్రతినిధులలో నొకరుగా నియమించారు.

డాక్టరు రఘువీర మృతికి సంతాపం

హైదరాబాద్, మే 25 : ఆర్యసమాజ మందిరంలో గురువారం జరిగిన సమావేశములో జనసంఘం అధ్యక్షుడు డాక్టరు రఘువీర మృతికి సంతాపము తెలుపుతూ తీర్మానము చేశారు. ప్రకాశ్ త్యాగి అధ్యక్షత వహించారు. పండిట్ నరేంద్రజీ, గంగారాంజీ బుద్ధదేవ్‌జీ, మున్నాలాల్, ఓంప్రకాశ్ మదన్ మోహన విద్యాసాగర్‌లు కూడా మాట్లాడారు. రెండునిమిషాలు మౌనముగా నిలబడి సంతాప తీర్మానము చేశారు.

ధరలు ప్రదర్శించనందుకు జుల్మానా

హైదరాబాద్, మే 24 : ధరల జాబితాను ప్రదర్శించనందున లక్ష్మయ్య, ఇబ్రహీం అనే ఇద్దరు కిరాణనాయలు వర్తకులకు 8 వ నగర మాజిస్ట్రేటు శ్రీ వై. వి. ఆర్. నరహరిరావు నేడు ఒక్కొక్కనికి రు 30 లు చొప్పున జుల్మానా విధించారు. హైదరాబాద్ సబ్-ఇన్‌స్పెక్టర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ ఎన్. పి. తివారీ నేరస్థులను అరెస్టు చేసి, నేరాలోపణచేశారు.

బలిమెల డాము నిర్మాణం ప్రగతి

హైదరాబాద్, మే 24: ఎగువ సీలేరుకు సంబంధించిన బలిమెల డాము నిర్మాణము ప్రగతిని పరిశీలించడానికి 26 వ తేది ఉదయం 9 గంటలకు ఒక సమావేశము జరుగనున్నది. ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ఒక రోజు ముందేవచ్చి ఈ సమావేశములో పాల్గొంటారు. నిర్మాణము సమీక్ష, అమెరికన్ సలహాదారుని సిఫారసులు, జీవులు, నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు మొదలైనవి చర్చనీయాంశాలలో వున్నాయి.

విద్యుత్ సౌకర్యాల విస్తరణ

హైదరాబాద్, మే 24 మహబూబ్‌నగరం జిల్లా షాద్‌నగర్ తాలూకాలోని చిన్న విలికచర్ల గ్రామంలో సుమారు రు. 63,730 ల వ్యయంతో 19 వ్యవసాయులకు, 3 పారిశ్రామిక సర్వీసులకు, 20 ఇండక్షన్, 10 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీరు ఆమోదించారు.

* * *

మెదక్ జిల్లా సంగారెడ్డి తాలూకాలోని ఇస్మాయిల్‌ఖాన్ పేట గ్రామంలో 40 ఇండక్షన్లకు, 8 వ్యవసాయ సర్వీసులకు, 4 పారిశ్రామిక సర్వీసులకు, 40 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి పథకాల చీఫ్ ఇంజనీరు ఆమోదించారు. ఇందుకుగాను రు 52,650 ల ఖర్చునుకూడా ఆయన మంజూరుచేశారు.

చిత్తూరులో రిక్రూట్మెంట్

చిత్తూరులోని ప్రావిన్స్ బంగళాలో జూన్ 24, 25, 26 వ తేదీలలో సైనిక నౌకాదళాలకు రిక్రూట్మెంటు జరుగుతుంది. ఏటిలో చేరదలిచినవారు సై తేదీలలో రిక్రూటింగ్ బృందాన్ని కలవవచ్చు.

నవజీవన్ బాలికా విద్యాలయం

హెచ్. ఎస్. సి. సర్వార్థ పరీక్షల్లో అగ్రస్థానం

హైదరాబాద్, మే 25 : ఈసంవత్సరము సర్వార్థ (హెచ్. ఎస్. సి) పరీక్షలో నవజీవన్ బాలికావిద్యాలయం అగ్రస్థానముసాధించింది. 22 మంది బాలికలను పరీక్షకు పంపగా 20 మంది పుత్తీర్ణులైనారు. మొట్టమొదటి సారిగా పరీక్షకు వెళ్ళినవీరిలో అయిదుగురు ప్రథమశ్రేణిలోను 12 మంది ద్వితీయశ్రేణిలోను ఉత్తీర్ణులైనారు.

మహిళా నవజీవనమండలి నిర్వహిస్తున్న ఈ విద్యాలయమును ఈ సంవత్సరమునుండి కళాశాలగా మార్చబడుతుంది. మండలి కార్యదర్శి శ్రీమతి సీతాయుగ్ వీర్ ప్రకటిస్తున్నారు.

సినిమా ఆపరేటర్ల పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 24 : విజయవాడలో 1963 జనవరి 21 నుంచి జరిగిన సినిమా ఆపరేటర్ల పరీక్షలో పుత్తీర్ణులైన వారి నంబర్లు: 17 59 65 76 80 81 98 101 106 110 113 120 121 194 227 245 253 278 312.

బియ్యపు నిలువల జప్తుపై కేంద్రప్రభుత్వ వైఖరి

ఉపమంత్రి శ్రీ థామస్ వివరణ

మదురై, మే 24 : బియ్యపు నిలువలను స్వాధీనం చేసుకునే విషయంలో ప్రభుత్వం యింకా ఒక నిర్ణయానికి రాలేదని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఏ. యం. థామస్ తెలియజేశారు. ధాని అవసరం ఉండదనే భావిస్తున్నానని, నిలవను జప్తుచేయటానికి తమ అధికారాలను వినియోగించవలసిన అవసరం ఏర్పడదనే అనుకుంటున్నానని మంత్రి తెలిపారు.

దక్షిణాదినుంచి 3½ లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించవలసి ఉన్నదంటూ, ఆ మొత్తాన్ని సేకరించటంలో కష్టం ఉండదనే భావిస్తున్నానని మధుర రామనాథ్ వాణిజ్యమండలి సమర్పించిన వినతి పత్రానికి సమాధానంగా శ్రీ థామస్ చెప్పారు.

ఉత్పత్తి అనుకున్నంతగా పడిపోనందుకు భగవంతునికి కృతజ్ఞత తెలుపవలసి ఉంటుందన్నారు.

వ్యవసాయోత్పత్తి విషయంలో మదరాస్ నుంచి అభివృద్ధి సాధించినప్పటికీ ఆంధ్రప్రదేశ్ నుంచి కొంత బియ్యాన్ని రాష్ట్రంలో తప్పించవలసి వస్తున్నదని కేంద్ర ఉపమంత్రి తెలిపారు.

రష్యా పశ్చిమాసియా దేశాల్లో భారత్ అరటి పండ్లకు గిరాకీ

సోవియట్ యూనియన్‌లోని పశ్చిమాసియా దేశాల్లోను భారత్ అరటిపండ్లకు గొప్ప గిరాకీ ఉన్నదని శ్రీ థామస్ చెప్పారు.

ఈ ఎగుమతులను అభివృద్ధి పరచటానికి ఎలాంటి చర్యలు తీసుకొనవలసింది సూచించేందుకు ఒక సంఘాన్ని నియమించామని ఆయన వెల్లడించారు.

మధ్యప్రదేశ్ మంత్రి వర్గం విస్తరణ

ఎనిమిదిమంది ఉపమంత్రుల నియామకం

భోపాల్, మే 24 : కొత్తగా ఎనిమిది మంది ఉపమంత్రులను చేసుకుని తమ మంత్రి వర్గాన్ని పటిష్టం చేసుకుంటున్నట్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ భగవంతరాయ్ మాండ్‌లాయ్ నేడు ఢిల్లీనుంచి తిరిగివచ్చిన వెంటనే ప్రకటించారు.

కాబినెట్ సభ్యులకు శాఖల కేటాయింపులో కూడా ఆయన పెద్దమార్పు చేశారు.

శ్రీ మాండలాయ్ నియమించదలచిన ఎనిమిదిమంది కొత్త మంత్రులలో ఆరుగురు నేటి సాయంత్రమే ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్ హడావిడిగా ఏర్పాటైన కార్యక్రమాన్ని అనుసరించి వీరిచేత ప్రమాణం స్వీకరింపజేశారు.

నేడు ప్రమాణం స్వీకరించిన వారు: మౌలానా ఇనాయతుల్లా ఖాన్‌శాస్త్రి, మజీఖీ ప్రయుతులు ఉదాసింగ్ గుల్‌షేర్ అహమ్మద్ శరదాచరణ్ తివారి మహేష్‌దత్ మిశ్రా శత్రుఘ్నసింగ్‌తివారీ.

సకాలంలో రాజధానికి చేరలేకపోయిన ఉపమంత్రులు ప్రయుతులు రేషంలాల్ జిందల్, జగదీశ్‌నారాయణ్ అవస్థీ లేవు ప్రమాణ స్వీకారం చేస్తారు.

మధ్య ప్రదేశ్ మంత్రివర్గంలో ఇంతవరకూ 15 మంది సభ్యులు-11 మంది మంత్రులు నలుగురు ఉపమంత్రులు ఉండేవారు ఇప్పుడు వారిసంఖ్య 23 కు పెరిగింది.

సమితి శాంతి చర్చల ఖర్చులు

రష్యా వైఖరిపై అమెరికా విమర్శ

ఐక్యరాజ్యసమితి, మే 25: సమితి శాంతి చర్చల తాలూకు ఖర్చులను భరించడానికి తిరస్కరిస్తూ రష్యా తెచ్చిపెట్టిన సవాలును ఎదుర్కొనవలసిన అవసరాన్నిగూర్చి సమితిలో ఆఫ్రోఏషియా రాజ్యాలకు అమెరికా ప్రతినిధి శ్రీ స్టీవెన్‌సన్ ఒక విజ్ఞప్తి చేశారు.

ఈ వర్గం తాలూకు 55 రాజ్యాలలోను వేరే సమావేశపరచి, వారికి ఈ విషయంలో అమెరికా అభిప్రాయాలు ఏమిటో ఆయన వివరించారు.

ఈ ఖర్చులను భరించడానికి రష్యా తిరస్కరిస్తే, 1964కు రష్యాకు ఓటులేకుండా చెయ్యాలన్న అమెరికా సూచనలను ఈ రాజ్యాలు అంగీకరించలేదని తెలుస్తున్నది.

పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం

అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభలో శ్రీమతి బోస్ విజ్ఞప్తి

జయపూర్, మే 25, సంస్థల నిర్వహణలో కార్మికులు ప్రముఖపాత్ర వహించాలని, కార్మికుల ఉద్యోగ భద్రతకు గట్టిచర్యలు తీసుకోవాలని భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు డాక్టర్ శ్రీమతి మైత్రేయిబోస్ నిన్న నిక్కడ వక్కాణించారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 14 వ వార్షిక మహాసభ అధ్యక్ష స్థానంనుంచి డాక్టర్ బోస్ ప్రసంగిస్తూ ధరం పెరుగుదలను అరికట్టేందుకు ఆహార సదార్థాల వాణిజ్యంలో మధ్య దళారులను తొలగించవలసిందని కోరారు.

అత్యవసర పరిస్థితి పేరులో న్యాయాలు యిచ్చివచ్చినట్లు తిరిగి వ్యవహరించేందుకు ప్రయత్నిస్తున్న ప్రతీప శక్తులను ఆమె ఖండించారు. ప్రజాసామాన్యం నెత్తురులో, చెమటలో కొందరు బాగుపడే లోజులు తిరిగి రాకూడదన్నారు.

సామ్యవాద స్థాపనలో ట్రేడ్‌యూనియన్‌ల పాత్రగురించి డాక్టర్‌బోస్ ప్రస్తావించి సంస్థల యాజమాన్యంలో పనివారలు ప్రముఖపాత్ర వహించాలని, సమాజ వ్యవస్థలో కూడా మార్పులు తీసుకోవాలని అన్నారు.

యజమాని, కార్మికుల సంబంధాలను ఉత్తమ సంప్రదాయలలో స్థిర పరచవలసిన అవశ్యకతను ఆమె వివరించి చేతన నిర్ణాయక సంఘాలు బోనస్ కమీషన్‌లు, ఇటువంటి శ్రేయోభిక సంస్థలు వీటిని సాధించగలదన్నారు. ఆమోతీ ట్రిబ్యునల్స్, మధ్యవర్తులు పరిష్కారాలు పారిశ్రామిక సంస్థలలో స్థితి గతులను మెరుగు పరచగలవని, అయితే సమాజ వ్యవస్థను మార్చడంలో అవి అంత వినియోగపడవన్నారు. సంపదలను మరింత న్యాయంగా సమంగా పంచడంలో చేతన నిర్ణాయక సంఘాలు బోనస్ కమిషన్‌లు నూతన మార్గం చూపాలన్నారు.

ఫ్యాక్టరీ గేటువద్ద వడ్డీ వ్యాపారస్థుల చర్యలను ప్రస్తావించి తగు నిర్బంధాలు విధించాలన్నారు తక్కువ జాగర్త అప్పులు కొట్టివేయ వచ్చన్నారు,

25

ఏళ్ల అభివృద్ధికర బ్యాంకింగ్, సేవ

దేనా బ్యాంక్

రజత 1938-1963 ఉత్సవము

భద్రత నీతి సామర్థ్యం సేవ

మా స్థాపకులు కీర్తిశేషులైన శ్రీ ప్రాణ్‌లాల్ దేవకరణ్ నానజీచేత ప్రతిష్ఠించబడిన ఈ పై సూత్రముల మీద నిలిచియున్నది మా కట్టడం. ఈ నీతి సూత్రముల పట్ల భక్తి శ్రద్ధలు గలిగియుండి వ్యక్తులకు, పరిశ్రమకు, వాణిజ్యమునకు మేము సేవ చేసియున్నాము. మా అభివృద్ధి అన్నివిధములా భారతదేశాభ్యుదయంలో ఒక భాగమైయున్నది.

మా కాతాదారులందరి అత్యధిక సహకారమును ఆశించుచూ, ఈ శుభదినమున మేము మా సేవ సందర్భంలో మాకు గౌరవనీయ పథవిని సమకూర్చినటువంటి నీతి సూత్రములకు బద్ధులమై యుండుదుమని పునరుద్ఘాటించు చున్నాము.

దేవకరణ్ నానజీ బ్యాంకింగ్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: దేవకరణ్ నానజీ బిల్డింగ్స్, 17, హార్నిమన్ సర్కిల్, బొంబాయి-1.

122, ఆఫీసులు, 38 సేవింగ్స్ డిపాజిట్ వాల్టులుగలవు.

బ్యాంకింగ్ మరియు విదేశమారకపు వ్యవహారములు జరుపబడును.

(ప్రవీణ్‌చంద్ర వి. గాంధి, మేనేజింగ్ డైరెక్టర్.)

DB/5/TEL/89

భారత్‌కు సహాయం

వాషింగ్టన్, మే 25: భారతదేశానికి అమెరికా సహాయాన్నిగూర్చి వ తికలో ప్రచారంలోకి వస్తున్న వార్తలను గూర్చి కొంత జాగ్రత్తగాయైన గ్రహింపు అవసరమని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు:

ఆయన ఇలా అన్నారు: "భారతదేశానికి అమెరికా సైనిక సహాయం జరుగుతుందని అధ్యక్షుడు శ్రీ కెనెడీ హామీ ఇచ్చివున్నారు. అయితే ఈ సహాయంపై అమెరికా ఇంకా ఎటువంటి నిర్ణయానికిరాలేదు. ఎంతసహాయం చెయ్యాలో తేల్చుకోలేదు. ముఖ్యంగా ఎన్నిరివిజన్‌ల భారత సైన్యానికి దీర్ఘకాలిక సహాయ కార్యక్రమంక్రింద ఆయుధాదికాలు సమకూర్చాలో నిర్ణయంకాలేదు.

భారత్‌లో 35 కోట్ల సమస్యలు

—నెహ్రూ

పాంబన్, మే 24 : ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ లాంఛన ప్రాయమైన సంప్రదింపుల మండలి సమావేశంలో మాటాడుతూ లండన్‌లో ఒకరు భారత సమస్యలు విమిటని వ్రాయించారని "భారతదేశంలో మాకు సుమారు 35 కోట్ల సమస్యలున్నట్లు తాను జవాబివ్వనని తెలియజేశారు.

వివాహం

హైదరాబాద్, మే 25: వ్యవసాయమంత్రి శ్రీ ఎ బలరామరెడ్డి తమ కుమార్తె చి॥ సౌ॥ ఇందిరను వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరు శ్రీ టి. వి. రెడ్డిగారికుమారుడు శ్రీ టి. రఘులింగరెడ్డికి ఇచ్చి ఇవాళ ఉదయం బేగంపేటలో తమ నివాసగృహంలో వివాహం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, మంత్రులు, శాసనసభ్యులు, న్యాయమూర్తులు, అధికార, అనధికార ప్రముఖులు వివాహానికివచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

రాజ్ మహల్ సినిమాహాలు (కందుకూరు) రేక్సు సైకిల్ కంపెనీ (నెల్లూరు) యజమాని కుమార్తెకు డా॥ యం. ఏ నరాంకుమారుడు బర్ శిరీన్ద్రార్ యం. ఆఫ్ ఎ సాహెబ్ బి. ఎస్. సి. లో మే 20 న నెల్లూరులో వధువుగృహంలో వివాహం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. బ్రహ్మానందరెడ్డి, శ్రీ ఎల్. యల్. రెడ్డి, పురపాలకసంఘ ఉపాధ్యక్షుడు, నగ్యులు కమిషనర్, ఇంజనీరు, రెవిన్యూ అధికారులు, తదితర ప్రముఖ ఉద్యోగులు వివాహానికివచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

ఎనిమిదిమంది ఉపమంత్రుల నియామకం

భోపాల్, మే 24 : కొత్తగా ఎనిమిది మంది ఉపమంత్రులను చేసుకుని తమ మంత్రివర్గాన్ని పటిష్టం చేసుకుంటున్నట్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ భగవంతరాయ్ మాండ్‌లాయ్ నేడు ఢిల్లీనుంచి తిరిగివచ్చిన వెంటనే ప్రకటించారు.

కాబినెట్ సభ్యులకు శాఖల కేటాయింపులో కూడా ఆయన పెద్దమార్పు చేశారు.

శ్రీ మాండలాయ్ నియమించదలచిన

మొన్న 17-వ తేదీన హైదరాబాదులో జరిగిన తెలుగు ఫిలింతారల ఉత్సవసందర్భంలో కార్యక్రమం పూర్తి అయినప్పుడు తారలందరూ కలసి "జనగణమన" ఆలాపనచేసినప్పటి చిత్రం. ఘంటసాల, ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, పి. పుల్లయ్య, గుమ్మడి జమున, కన్నాంబ, వాసంతి, సావిత్రి, రామారావు, లింగమూర్తి ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు.

ఎలెక్ట్రాన్ కొలిమి

ట్రాంబేలో నిర్మాణం

బొంబాయి, మే 25: మిశ్రలోహములను, లోహములను, కరగడానికి, ఒక కొత్త రకమైన 5 కిలోవాట్ల కొలిమిని ట్రాంబేలోని అణుశక్తి శాఖ తాయారు సాంకేతికవర్గ విజ్ఞానశాస్త్ర విభాగంవారు తయారుచేశారు

దీనిని భారత శాస్త్రజ్ఞులే స్వయానాదగ్గర నుండి, చివరదాకా సావజ్ఞంగా నిర్మించారు.

విదేశాలనుంచి ఇటువంటి కొలిమును తెప్పించుకోవాలంటే ఒక్కొక్కదానికి రు 75 వేలు అవుతుంది. కాని దీని ఖరీదు రు 40 వేలు మాత్రమే.

(ఈ కొలిమిలో ఎలెక్ట్రాన్ కిరణముల సహాయంతో లోహములు మొదలైన వాటిని కరిగించవచ్చు; శుద్ధి చేయవచ్చు.

దీని ఇప్పుడు 200 కిలోవాట్ల కొలిమిని కూడా తయారు చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారు,

బ్రిటన్‌లో రాష్ట్రపతి కార్యక్రమం

జూన్ 12 న ప్రయాణం

లండన్, మే 25: భారత రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ వచ్చేనెలలో బ్రిటన్ వచ్చినప్పుడు స్కాట్‌లాండ్‌ను ఒక రేడియో ఖగోళ పరిశోధనా కేంద్రాన్ని ఒక విద్యుదుత్పాదక కేంద్రాన్ని ఒక విశ్వవిద్యాలయాన్ని తిలకిస్తారని ఇక్కడ ప్రకటన వెలువడింది.

డా॥ రాధాకృష్ణన్ జూన్ 12 న గాట్విక్ విమానాశ్రయంలోదిగి అక్కడనుంచి లండన్‌కు రైలుమీద వస్తారు: లండన్ విక్టోరియా స్టేషన్‌లో బ్రిటిష్‌రాజ అమెభర్త ఆయనకు స్వాగతమిచ్చి బకింగ్‌హామ్ భవనానికి తీసుకువెడతారు. అమర్నాడు కామన్వెల్త్ ఇన్‌స్టిట్యూట్‌లో కెనడచిత్రకళా ప్రదర్శనను డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేస్తారు. రాణిగారుకూడా ఆయనతో వెడతారు: సాయంత్రం రాష్ట్రపతి భారత రాయబారి కార్యాలయంలో రాణికి ఆమెభర్తకు విందు చేస్తారు. 14, 15 వ తేదీలలో డా॥ రాధాకృష్ణన్ స్కాట్‌లాండ్‌లో గడుపుతారు. జూన్ 17 న జార్డన్ బ్యాంకు చూస్తారు. 18 సాయంత్రం ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి చేరుకుంటారు. అక్కడ ఆయనకు విందు జరుగుతుంది.

జూన్ 19 న రాష్ట్రపతి స్ట్రాట్‌ఫోర్డ్-ఆన్-అవన్‌కు వెడతారు. అది షేక్స్‌పియర్ జన్మస్థానం. ఆ సాయంత్రం అక్కడ రాయల్ షేక్స్‌పియర్ థియేటర్ "జూలియస్ సీజర్" నాటకం చూస్తారు. 20 వ తేదీన లండన్‌కు తిరిగివస్తారు. అప్పుడే భారత హైకమీషనర్ విడిదిలో ఏనభోజనం ఏర్పాటు అవుతుంది. 21 న థేమ్స్‌మీద యాత్ర; లండన్ టవర్ సందర్శనం. అక్కడనుంచి లార్డ్‌మేయర్‌తో గిల్డ్‌హాల్‌లో విందు.

జూన్ 22 రాత్రి రాష్ట్రపతి విండ్సర్‌కోటలో గడుపుతారు. రాణి, ఆమె భర్త ఆయనకు ఆతిథ్యం ఇస్తారు. 23 న భారతదేశానికి బయలుదేరుతారు.

మైనరు ఇరిగేషన్‌కు ధన సహాయం

ప్రణాళికా సంఘం సభ్యుని హామీ

వికలాంగులకు సహాయం

వివరాలకై అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 23: వికలాంగులకు సహాయంచేసే దృష్టాన్ని, భారతీయ వికలాంగుల సహాయ సంఘం వికలాంగులైన స్త్రీ పురుషుల తాలూకు వివరాలను సేకరిస్తున్నది. రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఏయిలెట్ అలా ఈ సంఘానికి అధ్యక్షురాలు.

వికలాంగుల పేరు, వయసు, వికలాంగులవడానికి కారణము స్త్రీ లేక పురుషుడా, ఎలాంటి సహాయము కోరుతున్నదీ, పూర్తి చిరునామా వివరాలను—కార్యదర్శి శ్రీమతి జి. కాప్రి, 32 గోల్ఫ్ లింక్, న్యూఢిల్లీ అడ్రసుకు పంపవలసిందిగా సైన్యసంఘంవారు కోరుతున్నారు. ఈ ఆగస్టులో వెలువరించే సావనీర్‌కు వ్యాసాలు, ఆసక్తిజనకములైన విషయాలను వికలాంగుల నుండి, ఆర్థోపెడిక్ సర్జన్‌లనుండి కోరుతున్నారు.

చార్జిమన్ కంప్యూటర్ల ఉద్యోగాలు

కలకత్తా రైల్వేసర్వీస్ కమీషన్ పరీక్షా ఫలితాలు

కలకత్తా, మే 17: చార్జిమన్ (డిపెల్ ఇంజన్లు) కాంప్యూటర్ల (డాయింగ్ ఆఫీసు) ఉద్యోగాలలోవచ్చిన ఖాళీలను భర్తీ చెయ్యడానికి తాము నిర్వహించిన ప్రాథమికపరీక్షలలోనూ ఇంటర్వ్యూలలోనూ దిగువ అభ్యర్థులు ఎన్నికయ్యారని రైల్వేసర్వీస్ కమీషన్ తెలియజేసింది.

చార్జిమన్ ఉద్యోగాలలో తొమ్మిది ఖాళీలు వచ్చాయి. ప్రతిభనుబట్టి ఆఖాళీలకు ఎన్నికైన అభ్యర్థుల క్రమం ఇలా ఉంది. శ్రీయుతులు పి. నర్సి, వేణుగోపాల శేషశాయి, రవీంద్రచంద్ర భట్టాచార్య అమియా కాంతిదాస్‌గుప్త, వి. సి. జాయ్ సత్యద్ హసీబ్ అహమ్మద్, దిలీప్‌కుమార్ మిశ్రా పృథ్వీశ్ చంద్రముఖర్జీ, పన్నాలాల్‌బాను ఉపేంద్రనాథ్ కర్మాకర్.

కాంప్యూటర్ల ఉద్యోగాలకు ఎనిమిది ఖాళీలు వచ్చాయి. ప్రతిభనుబట్టి ఆఖాళీలకు ఎన్నికైన అభ్యర్థుల క్రమం ఇలావుంది. శ్రీయుతులు కిశోరీ మోహన్‌దాస్, కుమార్‌దాస్, బినోయానంద భట్టాచార్య సత్యజిత్ భూషణ్ బెనర్జీ, అరుణ్ కుమార్ భట్టాచార్య బిమల్‌దాస్ చటర్జీ శ్యామ్‌నారాయణ్ పాండే జ్ఞానిమాదబ్ నాథుని.

ప్రపంచ ఆహారమహాసభ

వాషింగ్టన్, మే 24: ఇక్కడ జూన్ 4 నుంచి ప్రారంభం కానున్న ప్రపంచ ఆహార మహాసభలో భారత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ పసంగిస్తారు.

సమ్మెవల్ల కరువు

బ్రిటిష్ గయానాలో ఘోరపరిస్థితి

జార్జిటౌన్, మే 25: ఇప్పటికి 35 రోజులుగా జరుగుతున్న సమ్మెవల్ల బ్రిటిష్ గయానాలో నిత్యావసరవస్తువులు అభ్యంకాక బ్రిటిష్ గయానాలో ఘోరమైన క్షామపరిస్థితులు నిర్వడ్డాయి.

వెనిజులా, బ్రెజిల్ సరిహద్దుల్లోవున్న కొన్ని గ్రామాలలో ప్రజలకు అసలు తినడానికే ఏమీ మిగలలేదు.

జార్జిటౌన్‌కు 30 మైళ్ళదూరంలో ఒక చోట గోధుమపిట్టకోసం లగాదాలో ఒక భారతీయ కార్మికుడు మరణించాడు.

జార్జ్ మైదానంలో పాథెట్‌లావోల పోరు

వియన్‌తియాన్, మే 22: జార్జ్‌మైదానానికి మనూరు 10 కిలోమీటర్లు దూరంలో ఉన్న లత్‌బూక్ ప్రాంతంలో తటస్థమైన సైనిక స్థావరాలకు సహాయం లభించకుండా చెయ్యాలని పాథెట్‌లావో సైనికదళాలు గత కొన్ని రోజులుగా ప్రయత్నించాయని లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్నఫూమా నేడు ఇక్కడ చెప్పారు.

తమకు, పాథెట్‌లావో నాయకుడు ప్రిన్స్ సౌఫానౌవాంగ్‌కు మధ్య నడుస్తున్న మంతనాలలో ప్రతిష్టంభన నిర్వడిన వంగతి ప్రస్తావించి "నేను చేయగలిగినదంతా చేశాను" అని ప్రధానమంత్రి తెల్పారు.

జార్జ్‌మైదానంలో జరిగిన కాల్పులవల్ల అంతర్జాతీయ తటస్థ సంఘం పరిశీలకులు తమ స్థావరాలను విడిచిపెట్టక తప్పదికాదని విశ్వసనీయవర్గాలద్వారా తెలిసింది.

తటస్థసంఘం సేనాని జనరల్ కాంగ్‌లే ఇదివరకే ఒక గూంకునెట్టిన పాథెట్‌లావో నాయకులతో మరొక ముఖ్యమైన వర్షత స్థావరాన్ని ఆయన ఆధీనంలోంచి తప్పించడానికి ప్రయత్నిస్తున్నాయని ప్రభుత్వవర్గాలవారు అంటున్నారు.

భారత్ పట్ల ఉమ్మడి విపణి ఉదారవైఖరి

బాన్‌లో మనూభాయ్ చర్చలు

బాన్, మే 25: భారత అంతర్జాతీయ వ్యాపార శాఖమంత్రి శ్రీ మనుభాయ్‌షా నిన్న యిక్కడ విలేకరులగోష్ఠిలో మాట్లాడుతూ, భారత్‌తో వాణిజ్యపరంగా యూరోపియన్ ఉమ్మడి విపణిచేత ఉదారమైన వైఖరిని ప్రదర్శింపజేయుటంలో పశ్చిమజర్మన్ పూర్తి కోసం నిరీక్షిస్తున్నానని తెలియజేశారు. శ్రీ షా లూ 26న బ్రస్సెల్స్‌కు బయలుదేరవలసిఉంది

భారతమంత్రి నిన్నంతా పశ్చిమజర్మనీ ఆర్థిక వ్యవహారాలమంత్రి ప్రొఫెసర్ లడ్విగ్ ఎర్‌హార్డ్‌తోను తదితర ఆర్థికనిపుణులతోను సంప్రదింపు జరుపుటంతోనే గడిపారు.

పశ్చిమజర్మనీతో వ్యాపార సంప్రదింపులకు గాను భారత వ్యాపార ప్రతినిధిబృందాలు రెండు రూడు మాసాల్లో యిక్కడికి రాగలవనే ఆశిస్తున్నానన్నారు.

కమ్యూనిస్టు కార్మిక సంస్థకు పరిగణన

ఉపసంహరించాలని జాతీయ కార్మికసంస్థ కోర్కె

జయపూర్, మే 24: అఖిలభారత కన్‌ఫెడ్ యూనియన్ కాంగ్రెస్‌కు ఇచ్చిన పరిగణనను ఉపసంహరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ విషయనిర్ణయ సంఘం ఒక తీర్మానంచేసింది.

కార్మిక విధానాలను నిర్ణయించడం సందర్భంలో ఆసంస్థ ప్రతిపాదనలను ఆలోచించడం మానుకోవాలనికూడా ఈ తీర్మానం కోరుతున్నది.

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌కు అల్పాక్ష్యాక ప్రాతినిధ్యం కల్గిందని జాతివ్యతిరేకలక్షణం కల్గిందని ఈతీర్మానం వాదిస్తున్నది.

ప్రజాస్వామ్యంలో నమ్మకం పెట్టుకున్న ప్రభుత్వం ఈసంస్థను గుర్తించడం అర్థంకన్పించడంలేదని కూడా ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

గాంధీవిగ్రహం

కొలంబో, మే 21: సీలాపాళదేశం తూర్పు ప్రాంతరాష్ట్రంలోని బట్టికాలావోలో మహాత్మాగాంధీ నిలువెత్తు విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

ఈ విగ్రహాన్ని భారతీయుడు, శ్రీ ఆర్. ఎస్. మణి తయారుచేశారు. గాంధీ సేవా సంఘం దీనిని సీలాపాళదేశానికి బహూకరించింది.

గత ఆదివారంనాడు బట్టికాలావోజిల్లా న్యాయమూర్తి, శ్రీ వి. వి. ధనపాలసింగం విశేషంగా గుర్తుగూడిన టపిళులు, మున్సిఫ్‌లు సీలాపీయుల సమక్షంలో ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

వారణాసిలో కొత్త ఆస్పత్రి

నగరాభివృద్ధి కృషి

వారణాసి, మే 24: నగరం మధ్యలో రు 10 లక్షల ఖర్చుతో 125 పడకలతో కొత్తగా ఒక ఆస్పత్రిని నిర్మించేందుకు ఒక ప్రతిపాదన భారాలైంది. ఈ ఆస్పత్రికి భవనం 1965 ఆఖరుకు నిర్మించబడుతుంది. అధునాతనమైన శస్త్రచికిత్సా పరికరాలు సమకూర్చబడుతవి.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త 'శ్రీ రామకృష్ణ మిషన్ ఆస్పత్రి'లో 50 పడకలలో కట్టించిన "స్వామి వివేకానందార్థం"కు యిటీవల ప్రారంభోత్సవం చేశారు.

దశాశ్వమేధ ఘట్టము, ఘోరా ఘట్టము ప్రాంతము యాత్రికులకు ఆకర్షణీయంగా వుండేట్లు త్వరలో అభివృద్ధి పరచబడుతుందని. అక్కడికి కూచకులు, కుష్ఠురోగులు అనుమతించబడరని వారణాసి మేయరు యిటీవల పత్రికా విలేకరులకు తెల్పారు చిత్తరంజన్ దాస్ పార్కులో కొత్తగా ఒక ఆడిటోరియం నిర్మించబడుతుందని కూడా తెల్పారు.

బుచ్చిరెడి పాలెంలో యువకుని హత్య

బుచ్చిరెడ్డిపాలెం, మే 26: ఎలిమెంటరీ స్కూలు టీచరు కోటిరెడ్డి అనే ఆయన యింటిలో వుంటున్న వి. సూర్యరావు అనే బ్రాహ్మణ యువకుని యీనెల 20 వ తేదీ రాత్రి ఎవరో హత్యచేసినట్లు తెలిసింది.



సుందర వనితల సౌందర్య రహస్యం !

మలబార్ గ్లోరీ సబ్బు *

సౌందర్యంగా వుండుటకు రహస్యం ఇప్పుడు మీకు తెలుసు మలబార్ గ్లోరీ సబ్బు మీ చర్మానికి కోమలమైనది. దాని మృదువైన, మీగడవంటి నురుగు మరియు మనోహరమైన సువాసన మీ చర్మ సౌందర్యానికి ప్రకాశమాన మెరుపును గలిగించును !

పెడిబుల్ సోప్ వర్క్స్, క్యాలికట్
పోస్టు బాక్సు నం, 3254, బొంబాయి-3
*బి.ఎస్.ఐ. వివరణ ప్రకారం తయారు చేయబడినది

Aiyars-VS. 256 TL

పిల్లలకడుపునొప్పులు త్వరలో నివారించును

గైపావిల్
(గ్రైప్ మిక్చర్)

'టువనాల్' వారి ప్రోడక్ట్

మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,

రిజిస్టర్డ్ ఆఫీసు : మర్చెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1.

బ్రాంచీలు : బొంబాయి, మద్రాస్, న్యూఢిల్లీ, విజయవాడ, శ్రీనగర్, పాట్నా, కాన్‌పూర్, జైపూర్ సిటీ, జబల్‌పూర్, హైదరాబాద్, గౌహతి, ఎర్నాకులం, కటక్, వండీఘర్, బెంగుళూరు, అహమదాబాద్.

G/P/3.

ఇండోనీసియా అంతటా చైనా వ్యతిరేకోద్యమం

తీవ్రచర్యలకు ప్రభుత్వ సన్నాహం

జకార్తా, మే 22: చైనీయులపట్ల విరోధంతో మళ్లీ కొట్లాటలు జరిగినట్లయితే, వాటిని నిరోధించేందుకు దౌర్జన్యవాదులను కాల్చి చంపవలసిందని ఇండోనేషియా పోలీసులకు ఉత్తర్వులు జారీయినట్లు సైనికవార్తా పత్రిక "పాయ్‌నీరు" నేడు తెలియజేసింది.

ఈ ఉత్తర్వులు అధ్యక్షుడు శ్రీ సుకర్నో భవనంనుంచి వచ్చినట్లు శ్రీసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

కొట్లాటలను నిల్పివేసే కొత్త ప్రయత్నంగా పశ్చిమజావా ప్రభుత్వం ఆ ప్రాంతంలోని సైన్యానికి ఉత్పత్తి పంపకం సంస్థలను స్వాధీనం చేసుకున్నది. ఈ కొట్లాటలలో 10 మంది ఇండోనీసియన్లు మరణించారనీ, వందలాది చైనీయులు, ఇండోనీసియన్లు గాయపడ్డారనీ తెలియవచ్చింది.

ఆ ప్రాంతంలో వజ్రమిల్లులు, ఆహారపదార్థాల ఫ్యాక్టరీలు, గిడ్డంగులు టాక్సీలు పెట్రోలు స్టేషన్లు ఇప్పుడు సివిల్ అధికారుల నిర్వహణలోకి వచ్చాయి.

విద్యార్థుల అల్లరి: గాలిలో పోలీసుల కాల్పులు

ఉత్తర సుమత్రాలోని మేదాన్ నగర ప్రభుత్వభవనాలను తగులబెట్టిన విద్యార్థులను చెదరగొట్టడానికి గత శనివారము నాడు పోలీసులు గాలిలో తుపాకుల కాల్చారనీఅంటూ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

మెదాన్ విశ్వవిద్యాలయంలో తమ వసతి సదుపాయాలను అభివృద్ధిపరచవలసిందని కోరుతూ విద్యార్థులు ఈ ప్రదర్శనలు జరిపారు.

చైనారాయబారి మంతనాలు

చైనీయులపట్ల విరోధంతో ఇండోనీషియాలో ఇప్పుడు జరుగుతున్న కొట్లాటలను గూర్చి చైనా రాయబారి శ్రీ యాన్‌చుంగ్ మిగ్‌మెట్ ఈ ఉదయం ఇండోనీసియా విదేశాంగమంత్రి డా॥ సుబాంద్రియోతో చర్చించారు.

స్వదేశానికి చైనావారి రవాణా

హార్బరులో సంఘటన

మద్రాస్, మే 25: విధినిర్వహణలో భారత ఉద్యోగులను చైనారాయబారి కార్యాలయం ఉద్యోగులు అటకాయించిన కారణమున రెండవసారిట్టు చైనావారిని చైనాకు రవాణా చేసే కార్యక్రమానికి కొంత ఆటంకము కలిగింది

సాంగ్‌తిపుంగ్ అనే ఒక చైనా జాతీయుడు తనవెంట తీసుకొని వెడతామనుకున్న ఇద్దరు గురు కొడుకుల్లో ముగ్గురురాలేదని చెప్పాడు. పశ్చిమబెంగాల్‌లో వుంటున్న సైనగ్గురు చైనాకు తిరిగి వెళ్లటానికి అంగీకరించనట్లు దేవ్‌లీ శిబిర అధికారులు తెలియజేస వున్నారట.

భారత, చైనా అధికారులమధ్య జరిగిన నిర్ణయాలు సమసరించి కుటుంబాలను చీల్చుటకు వీలులేదు. చైనాకు వెళ్లదలచినవారు పిల్లలను వదిలివేసేయడల వారు ఒక పత్రముమీద సంతకము చేయవలసివుంది. వుంగ్ ఆపత్రముమీద సంతకముచేయడని చైనా ఉద్యోగులు అన్నారు. దానిమీద భారత ఉద్యోగులు వుంగ్ వెళ్లటానికి వీలులేదని అన్నారు. వుంగ్‌ను తీసుకొని వెడుతూవుండగా చైనా ఉద్యోగులు ఆటకాయించారు. కొంతసేపు ఆయినతరువాత వుంగ్ సంతకము చేశాడు. అప్పుడు ఆయనను పీడ ఎక్కనిచ్చారు.

దౌత్యసూత్రాదులకు వ్యతిరేకముగా ప్రవర్తించినందుకు నెటనే భారతీయ ఉద్యోగులు చైనా అధికారులకు తమ అసమ్మతిని తెలియజేశారు.

కార్మికుల దేశభక్తి: ప్రధాని ప్రశంస

జయపూర్, మే 24, అత్యవసర పరిస్థితిలో కార్మికులు ప్రదర్శించిన దేశభక్తిని ప్రశంసించి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ 14 వ వార్షిక సభకు ఒక సందేశం పంపించారు.



యుద్ధసన్నద్ధతా!

నేటి యుద్ధాల పరిణామం ఒక్క సైనిక బలంపై మాత్రమే కాక, ప్రతి పౌరుని జీవిత విధానంపైనా, సహకారంపైనా కూడా ఆధారపడి ఉన్నది.

మన జవానుల్లో ధైర్య సాహసాల లేమాత్రం లోటులేదు. కాని, వారికి యుద్ధ పరికరాలు, ఆహార సామగ్రి, దుస్తులు సకాలంలో సరఫరా కావాలి.

రైల్వేలు ఈకార్యభార నిర్వహణకు కంకణం కట్టుకున్నాయి. మన సువిశాల మాతృదేశంలో మారుమూలలనున్న ప్రశాంత ప్రదేశాలనుంచి, ఆపదకు, గుబులియెయున్న సరిహద్దులదాకా రైలు వ్యాగనులు అత్యంతావశ్యకమైన ఈ సరకుల్ని అతి త్వరితంగా సరఫరా చేస్తున్నాయి.

మీ అదనపు సామానులు ఈ అత్యవసర వస్తు సరఫరాకు అడ్డు రానివ్వకండి.

రైల్వేవారికి తోడ్పడితే జవాన్లకు తోడ్పడ్డట్టే

తక్కువ సామాన్లతో ప్రయాణం చేయండి

INDIAN RAILWAYS

దక్షిణ రైల్వే

ఆసియాలో ఎక్కువగా ఆహారోత్పత్తి

శతాబ్దాంతపు సమస్యల పరిశీలన

న్యూఢిల్లీ, మే 22: ప్రపంచ ఆహార, వ్యవసాయసంస్థ ఆహారోత్పత్తి అవకాశాలను గురించి పరిశీలనలు జరిపి తూర్పు ఆసియాలో అవసరాలతో పోల్చితే అవకాశాలు, సంపద చాలావాలతక్కువనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

ఎక్కువ ఆహారం, బలవర్ధకమైన, పుష్టికరమైన ఆహారం అల్పవరమైన దేశాలలోనే జనాభా విపరీతవృద్ధి సమస్య ఉత్పన్నమై వున్నదని పేర్కొన్నది.

జూన్ నాల్గవతేదీనుంచి 18 వ తేదీ వరకు వాషింగ్టన్‌లో జరిగే ప్రపంచ ఆహార మహాసభకు అందజెయ్యడం నిమిత్తం ఈ నివేదిక తయారుచెయ్యబడింది.

ఐరోపా, ఉత్తరఅమెరికాలలో అవసరాలకు మించిపోయి ఆహారోత్పత్తిచేసే సామర్థ్యం అవకాశాలు వున్నవని, దక్షిణఅమెరికా, ఆఫ్రికాలలో కూడా అధికోత్పత్తి అవకాశాలు వున్నవని ఆ నివేదిక తెలియజేసింది.

సమీప ప్రాచ్యంలో నీటిఇబ్బంది వున్నా ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానంతో ఇప్పటికంటె మూడింతలు ఆహారోత్పత్తిచేసే అవకాశం వున్నదన్నది.

20 వ శతాబ్దాంతానికి ప్రపంచ జనాభా ఇప్పటికంటె రెట్టింపు కాగలదని అంచనా వేశారు. అప్పటి ఆహార అవసరాల దృష్ట్యా పై అంచనాలు వేయబడినవి.

"ఆసియాలోను, దూరప్రాచ్యంలోను (తూర్పు ఆసియా) ఇప్పటికంటే నాల్గింతలకుమించి ఆహారోత్పత్తి చెయ్యవలసి వుంటుంది, ప్రస్తుతపు అవకాశాలు సంపదలు దృష్టిలో పెట్టుకొంటే దానిని సాధించడం చాలా కష్టమనే చెప్పాలి" అని ప్రపంచ ఆహార సంస్థ తన నివేదికలో తెలియజేసింది.

ఈ సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ బి. ఆర్. శేస్ ఒక సందర్భంలో దిగువ గంగా బ్రహ్మపుత్ర బేసిన్, బెంగాల్, బీహార్, అస్సాంలలోను, మొత్తం తూర్పు పాకిస్తాన్‌లోను ఆహారోత్పత్తి నాల్గింతలు చెయ్యడం సాధ్యమని లోగడ ఒక సందర్భంలో పేర్కొన్నారు. నివేదికలో ఈ విషయం ఉదహరించబడింది.

డా॥ కోలాచల సీతారామయ్య

గుంటూరులో అఖండ స్వాగతం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, మే 26: ఇతర దేశాలలోని కళాకారుల కన్నట్టుగానే; తమ మనోభిప్రాయాలను వెల్లడించే స్వేచ్ఛ రష్యాలోని కళాకారులకు గూడా వుంది. రష్యాప్రజలు ప్రభుత్వాన్ని విమర్శించగలరు. అత్యధిక ప్రజాభిప్రాయంద్వారా ప్రభుత్వవిధానాలను మార్చించగలరు. అని రష్యాలో సీర డిపోయిన ప్రఖ్యాత ఆంధ్ర శాస్త్రజ్ఞుడు డా॥ కోలాచల సీతారామయ్య మొన్న యిక్కడ చెప్పారు.

మొన్న ఇక్కడ రచి టుటోరియల్ కళాశాలలో డా॥ కోలాచల సీతారామయ్యగార్కి భారత్ రష్యా స్నేహసంఘం ఆధ్వర్యాన అఖండ స్వాగత మివ్వబడినది. ఈ సందర్భంగా జరిగిన సభకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. ఎస్. ధన్ అధ్యక్షత వహించారు.

శ్రీ జె. జోషి స్వాగతవచనాన్నిచదివి, స్వాగతవక్తలతోపాటు గాంధీజి ప్రతిమ, ఒక 'ట్రే' డా॥ సీతారామయ్యకు బహూకరించారు. డా॥ సీతారామయ్యకు చాలా తెలుగువున్నకాలు కూడా బహూకరించబడినవి. డా॥ సీతారామయ్య సభ్యుల ప్రశ్నలకు తెలుగులోనే సమాధానము చెబుతూ, రష్యా ప్రభుత్వము నాస్తిక మతాన్ని ప్రచారంచేసినా చర్చిలకు మసీదులకు పోయి దైవారాధన చేసేవారిని నిరోధించడము లేదన్నారు రష్యన్ భాషలో రష్యాప్రజల అభినందనలను తెలియజేశారు. డా॥ సీతారామయ్య సోదరుడు శ్రీ కె. అనంతరామయ్య మాట్లాడుతూ, డా॥ సీతారామయ్య సేవను భారత ప్రభుత్వం పుపయోగించుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

సినీ మ్యూజిషియన్ల యూనియన్: కొత్తకార్యవర్గం

మద్రాస్, మే 25: సినీ మ్యూజిషియన్ల యూనియన్ ఆయిదవ వార్షిక సరసభ్య సమావేశం యీ 19 న జరిగింది. 1963-64 కొత్త కార్యవర్గం ఎన్నుకొన బడ్డది.

అధ్యక్షుడు; శ్రీ జి. గోవింద రాజులు నాయుడు ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఘంటసాల అచ్యుత రామశాస్త్రి కుమారి కె రాణి.

ప్రధాన కార్యదర్శి: శ్రీ టి. చలపతిరావు; సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు యం. బి. శ్రీనివాస్, కె. వి మహాదేవన్ వయొలిన్ కుమారి పి. శీలకోశాధికారి: శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు.

23 మంది సభ్యులుగల కార్యవర్గ సంఘంలో శ్రీయుతులు పి. బి. శ్రీనివాస్, శ్రీమతి యస్. జానకి శ్రీ టి. జి. లింగప్ప, విశ్వనాథన్ రామమూర్తి ఉన్నారు.

శ్రీ మొరార్జీ దేశాయి

మద్రాస్, మే 25: కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి ప్రధమిక తనఖా బ్యాంకుల సమావేశమును ప్రారంభించడానికి జూన్ 8 న ఇక్కడికి రానున్నారు. ఢిల్లీకి నెల్లేముందు ఆయన మద్రాసు హిందీ ప్రచారసభలో వుత్సవములో పాల్గొంటారు.

గైపావిల్

(గ్రైప్ మిక్చర్)

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad Phone Madras 22244 & 21747 Hyderabad 42 703.